శ్రీమచ్ఛంకరభగవత్పాద విరచిత

సౌందర్యలహరి

(నుడిమార్పు)



కవితా ప్రసాద్



కీ.శే. బ్రహ్మశ్రీ గంటి నరసింహమూర్తి, అలివేలు

దంపతీ సంస్మరణ పూర్వకముగా

ఈ కృతి వారి కుమారుడు & కోడలు

శ్రీ GSRD ప్రసాద్ (విశ్రాంత DGM- ONGC) **& శ్రీమతి లలిత** గార్లచే

ముద్రింపింపబడినది

శ్రీమచ్ఛంకరభగవత్పాద విరచిత

సౌందర్యలహరి

(నుడిమార్పు)



రచన

కవితా ప్రసాద్

శ్రీమచ్ఛంకరభగవత్పాద విరచిత

సౌందర్యలహరి

(నుడిమార్పు)

మధ్యాక్కరలు

రచన: కవితా ప్రసాద్

ప్రథమ ముద్రణ: డిసెంబరు, 2025

ప్రతులు: 100

ప్రాప్తిస్థానం: Kavitha Prasad,
73-18-8/1F, S2 - Sree Nandanam Apt.,
Sree Balaji St., (Near Venkateswara Temple),
A.V. Apparao Road,
Rajamahendravaram-533103 (AP)
✆: 9490168907

రూపకల్పన: పంతుల విట్టుబాబు, హైదరాబాద్ ✆85550 82034
ముద్రణ: కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాద్ ✆9866661478

మధురకవి, కవివతంస
శ్రీ బులుసు వేంకటేశ్వర్లు
తగరపువలస
99491 75899



శ్రీ మాతృపదసేవనము

శంకరుల సౌందర్యలహరి ఒక అద్భుతసృష్టి. నిరామయ హృదయ సంగీతము. దివ్యమాతృచరణారవింద మకరందపానమత్త భ్రామరీగీతము. ఆదిశంకరాచార్యులవారు వేదాంతులలో వేదాంతి. కవులలో కవి. సంన్యాసులలో సంన్యాసి. అపర శంకరావతారము. వారు రచించిన అనేకానేక దేవతాస్తోత్రములు సమస్త భక్తకోటికి తృష్ణాహరములై గానము చేయబడుచున్నవి.

అట్టి మహనీయుడైన శంకరాచార్యులవారి దివ్యరచనము 'సౌందర్య లహరి'. ఈ పేరే ఒక గొప్ప ఆకర్షణము. 'సౌం' అనునది మంత్రశాస్త్రమున సౌభాగ్యమును, మోక్షమును సూచించు బీజాక్షరమని తజ్ఞులు చెప్పిరి. 'అమ్మ' సౌందర్యము ఒక ప్రవాహము. సౌందర్యలహరి శ్లోకములను నిత్య పారాయణము చేయు నైష్ఠికులు కలరు. సౌందర్యలహరిలోనున్న మొదటి 41 శ్లోకములను 'ఆనందలహరి' అనియు మిగిలిన 59 శ్లోకములను 'సౌందర్యలహరి' అని వ్యవహరింతురు.

శ్రీ 'కవితాప్రసాద్'గారు ఈ సౌందర్యలహరిని తెనుగు చేసిరి. అందుకు వారు తెలుగు ఛందమైన 'మధ్యాక్కఱ'ను ఎన్నుకొనిరి. మధ్యాక్కఱ తెలుగు ప్రాచీన సాహిత్యమున అతి విరళముగా వాడబడినది. ఆధునిక కాలమున దీని నెక్కువ ప్రాచుర్యమునకు తెచ్చిన వారు కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారు. వారేకముగా మధ్యాక్కఱ పద్యములలో పది శతకములు (1000 పద్యాలు) వివిధ దేవతలపై వ్రాసిరి.

కవితాప్రసాద్‌గారు సంస్కృతాంధ్ర – ఆంగ్ల సారస్వతములను క్షుణ్ణముగా చదువుకొన్నారు. పరమ భావుకులు. అన్ని ప్రక్రియల్లోనూ కవిత్వము వ్రాయగల సిద్ధహస్తులు. వీరు ఇప్పుడు మధ్యాక్కఱలలో సౌందర్యలహరి గానమొనర్చిరి.

నీ ప్రేరణ కతన నిట్లు నేఁ బూనితినిఁ దల్లి! కొనుత
సప్రశ్రయమ్మీ కృతి కవి సంఘాత చిత్తవృత్తిఁ గడు!
నా ప్రాక్తనపుఁ గర్మఫలము నశనమై నినుఁజేరఁ గాక
యే ప్రయోజన మడుగు దిఁక నీదేహ ముడుగు ప్రాయమున

అని కవి ఉపక్రమముతో జగన్మాతను వేడుకొనెను.

కర్మాచరణము ద్వారానే నిష్క్రియత సిద్ధించును. కర్మలను సన్యసించి నప్పుడే సిద్ధి కలుగును – అన్న గీతావాక్యము నందలి రహస్యము తెలిసిన కవి కనుకనే కవితాప్రసాద్ గారు ‘నా ప్రాక్తనపుఁ గర్మ ఫలములు నీకు భోక్తవ్యములై నిన్ను చెందును గాక’ అనగలిగినారు. నిష్కామచిత్తవృత్తి యేర్పడిన తరువాతనే వీరు ‘సౌందర్యలహరి’ యందు ప్రవేశించినారు.

ఒక మనోహర శ్లోకమునకు వీరి అనువాదమెట్లున్నదో చూచెదము.

శరజ్జ్యోత్స్నా శుద్ధాం శశియుత జటాజూట మకుటాం
వరత్రాసత్రాణ స్ఫటిక ఘుటికా పుస్తక కరామ్ ।
సకృన్నత్వా న త్వా కథమివ సతాం సన్నిదధతే
మధుక్షీర ద్రాక్షా మధురిమ ధురీణాః ఫణితయః ॥ **15**

శరదృత్వకల్యాసరణిని స్వచ్ఛమై, చంద్రమసుం డ
మరిన జటాజూట మకుట మస్తముఁ, జేతుల నభయ
వరద ముద్రలు పుస్తకమ్ము స్ఫాటిక జప తావళమ్ము
ధరియించి యొప్పు నిను నొక తడవైన మ్రొక్కు సద్గుణి క
లరకున్నొ ద్రాక్ష పాల్దేనెల మధురిమ వహించే పల్కు!

కవితాప్రసాద్ గారు తమ అనువాదములో మూలములలోని అర్థమును తీసుకురాగలిగినారు.

మధుక్షీరద్రాక్షా మధురిమ ధురీణాః ఫణితయః

ఈ లయవిన్యాసమును బ్రహ్మదేవుడైననూ మరొక భాషలో తీసికొని రాలేడు.

ఆ సంస్కృతవృత్తము శిఖరిణి చక్కని తూగు – సహజ సంగీత సమన్విత మైనది. తెలుగు ఛందములతో సీసము – ఆటవెలది – గీతి – ద్విపద - ఇవి గానయోగ్యములు. ఇప్పటికీ నాకు మధ్యాక్కఱను ఎట్లు గానము చేయవలెనో తెలియలేదు, పోనిండు. భావ ప్రధానముగానే మధ్యాక్కఱలను ఆస్వాదింతుము! జగన్మాత భావగ్రాహి కదా!

శ్రీ కవితాప్రసాద్ గారు సాధ్యమైనంతవరకు మూలమునందలి అంద చందములను తమ మధ్యాక్కఱలయందు పొదువుకొనిరి.

జపోజల్పశ్శిల్పం సకలమపి ముద్రా విరచనా ... (27) అను శ్లోకమునకు తెనిగింపు - ఇంపుగా నడిచినది,

అగుత నా కొఱగాని మాటలవి నీదు జప, మెల్ల చేష్ట
లగుత ముద్రలపట్లు, నడకలౌత బ్రమరులు, భోజనము
లగుత హవిస్సులు, నా శయనమె సాష్టాంగ, మేనందు
సుగములె నీ సేవలట్లు చూడఁగ స్వాత్మార్పణవిధి!


“ఆత్మాత్వం -గిరిజా మతిః సహచరాః ప్రాణాః శరీరం గృహమ్” – అని శ్రీశంకరులే మఱొకచోట చెప్పియున్నారు. ఆ భావమే సౌందర్యలహరిలో ప్రతి ధ్వనితమైనది. తెనుగుసేతలోనూ ఆ అందము తరంగితమైనది.

మూలశ్లోకము – తాత్పర్యము – తెనుగు అనువాదములతో కవితాప్రసాద్ గారు సౌందర్యలహరిని మనముందుకు తెచ్చుచున్న శుభసందర్భములో వారిని నేను హృదయహర్వకముగా అభినందించుచున్నాను. నమస్కరించుచున్నాను.

వారి ఈ సారస్వత వ్యవసాయము అమ్మదయకు పాత్రమై ఫలవంతమౌ గాక. ఓం ఓం ఓం

10.07.2025 **బులుసు వేంకటేశ్వరులు**
తగరపువలస

పూర్ణఫలీ, మధుర వచస్వి
శ్రీ పొన్నపల్లి శ్రీరామారావు
నరసాపురం.
ఫోన్-9849021056



అ మ్మ య్య!!

"శ్రీచక్రాంతరభావముల్ నిగమ
మర్మీభూతసందర్భముల్ వాచాప్రౌఢిని దీనగుప్తము!" -

అందమైన ఆనందమయమైన 'అమ్మప్రేమప్రవాహమే' సౌందర్యలహరి!

గిరిపుత్రి పార్వతీదేవి సౌందర్యాభివర్ణనమును 103 శిఖరిణీ వృత్తములలో సంతరించుట ఔచితీశోభితము.

(శిఖరిణి – య,మ,న,స,భ,వ గణములు - 13వ యక్షరము యతి స్థానము)

శిఖరిణీ అనగా సుషుమ్నానాడి అగ్రభాగము. సహస్రారకమలమని బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ గారిఉవాచ.

ఆదిశంకరులు ప్రకృతిశోభావహమై పరమ రామణీయకమైన కాశ్మీర దేశాన సౌందర్యలహరి, మేరుపర్వతనికటమున ఆనందలహరి, సవదరించిరి.

ఇది సకలము శివదైవ దత్తమట!ఇది శ్రీవిద్యా రహస్యనిధి!

సమస్త చైతన్య జగత్సౌందర్య ప్రవాహస్తుతి!!

శ్రీవిద్యామంత్ర-ఆగమతంత్ర- సర్వయంత్రాత్మికా సౌందర్య రహస్యార్థ రత్నకోశము- యని ఆర్యోక్తి! భగవత్యారాధనమే!

'సమయ' యను చంద్రకళను (అమ్మ స్వరూపకళ) వర్ణించిరని పెద్దలమాట!

శిఖరిణీ వృత్తమునకు దీటుగా మధ్యాక్కర నెంచుకొని (ప్రతిపాదమున- 2 ఇంద్ర - 1 సూ – 2 ఇంద్ర – 1 సూ గణములు వరుసగా నుండును. 4వ

గణాద్యక్షరము యతిస్థానము. ప్రాసనియతిగలదు) పండితలోక ప్రశంసాత్మకముగా దీనిని తెనిగించిన వారు రసజ్ఞకవిశేఖరులు శ్రీ కవితాప్రసాద్ గారు భావుకలోక చక్రవర్తి.

అనువాదమనగనే - ఇందు ఇతని ప్రజ్ఞ యేమున్నదని కొందరికి తేలిక భావన. కాని, మూలగ్రంథము-ధ్వని! అనువాదము--ప్రతిధ్వని!!

అనువాదకుడు 'పదేపదే' మూలరచయితకి సహచరుడు!

అనువాదమనగా 'ముసుగులోని సౌందర్యమును ముద్దిడుకొనుటే!' అని ఆంగ్లోక్తి!

అనువాదము గురించి కవి కొరవి గోపరాజు తన సింహాసన ద్వాత్రింశిక అవతారికలో -

"ఈ సరసోక్తికావ్య మొక డిమ్ముల సంస్కృత భాష నచ్చుగా
చేసిన నట్ల వీడు మరి చేయుట యేటిది యంచు చెప్పగా
చేసి యనాదరం బురక చేయ కుడీ విలుకాడు తూటుగా
నేసిన అందెపార మరియేసిన వానిద సూటి గావునన్" (1-36)

అని అనువాదకుడు మూలకర్తకి దీటగువాడేనని తేల్చినాడు. ఒక పరిమిత పరిధిలోని కావ్యమును విశ్వజనీన మొనర్చుటే అనువాద వైశిష్ట్యము.

అనువాదకులు వినయశీలి. తాను బూనుకున్న కార్యము జటిలమని తెలియును కనుక "తల్లి ప్రేరణ కతన... తెనిగింపగ మదిని తెగించి" - అని పేర్కొనిరి. ప్రతిశ్లోకమునకు క్రింద తాత్పర్యమొసంగి, తచ్ఛ్లోకమునకు నుడిమార్పుతో తన పద్యము నందించుట బాగున్నది.

**శివఃశక్త్యాయుక్తోయది భవతి శక్తః ప్రభవితుమ్
నచేదేవం దేవో న ఖలు కుశలః స్పందితుమపి
అతస్త్వామారాధ్యాం హరిహర విరించాదిభిరపి
ప్రణంతుం స్తోతుంవా కథమకృత పుణ్యః ప్రభవతి**

ఇందలి ప్రథమశ్లోకము సుప్రసిద్ధము.

దీనికి తెనుగు కవితా ప్రసాద మెట్లున్నదో చూచెదముగాక!--

శివుఁడు శక్తినికూడిపుడె సృష్టిని చేయు పోడిమి తన
వశమౌనటు గాక యుండినన్ గోల్పడుఁ దన చైతన్య
మె! విరించి హరిహరాదులు నమించు నిన్ నుతినతుల్ సల్ప
నవునెటు శక్తుఁడు పున్నియ మొనర్పనట్టి వాడకట!

‘శక్తః’- ‘పోడిమి’ అనడం, ‘కోల్పడు’ చక్కని తెలుగు నుడులు. ‘ప్రణంతుం స్తోతుం – నుతినతుల్’ అని ఏక సమాసము చేయుట బాగున్నదండి.

ఈ శ్లోకమునకు ప్రసిద్ధకవులు శ్రీ కాటూరి వేంకటేశ్వరరావు గారి యనువాదమిట్లున్నది:-

“ఈవొకయింత తోడుపడ నెంతకు నేనియు నేర్చుబో శివుం
డీవటు మిన్నకున్నయెడ నెందులకుం గొరగాడు శక్తిరో!
దేవతలున్ త్రిమూర్తులు నుతించి భజించెడి నిన్నుమొక్కి నీ
సేవలొనర్చు పున్నెములు చేయరు నాడును నేడు మాదృశుల్”

కోల్పడు తనచైతన్యమె! అను కవితాప్రసాద్ గారి మాటయే సముచిత మనిపించినదండి నాకు. ‘నుతించి భజించెడి’- అను దాని కన్న “నుతినతుల్” అనెడి సమాసమే సముచితము.

అవిద్యానామంతస్తిమిర మిహిరద్వీప నగరీ
జడానాం చైతన్యస్తబక మకరందస్రుతి ఝరీ
దరిద్రాణాం చింతామణి గుణనికా జన్మజలధౌ
నిమగ్నానాం దంష్ట్రా మురరిపు వరాహస్య భవతి (3)

చక్కని ప్రార్థన! కవితాప్రసాదానువాదము చూడుడు-

పూత!త్వత్పల్లవలేశపుం ధూళి లోచీఁకు పాలి యౌ
తాపన ద్వీప నగరి యజ్ఞానులకు! జడులకది
చైతన్య కుసుమగుచ్ఛమధు స్రవఝరి! చింతామణి సరి
చేతిబోడులకు! సంసార సింధువున్ మున్గిన వారి
కా తుమురు మురరిపు కిటి హాలువగు సముద్ధరింప!”

‘దరిద్రాణాం’ అనుదానికి “చేతిబోడులకు” అని యనువాదము ‘దంష్ట్రా’ పదమునకు “హాలువు” అను అనువాదము లెస్స.

ముందరి శ్లోకమునందలి చరణపాంసువును ఈ శ్లోకానువాదమున అధ్యాహారము చేసికొని “లేశము --- తుమురు” అనుట హృద్యముగానున్న యన్వయ మనిపించినదండి.

కాటూరి వెంకటేశ్వరరావు గారు సీసపద్యమున దీనిని తెలిగించిరి. మన కవితా ప్రసాద్ గారు దీనికి పంచపాది మధ్యాక్కరగా చేసిన తెనిగింపు ఇంపు నింపినదండి.

ధనుఃపౌష్పం మౌర్వీ మధుకరమయీ పంచవిశిఖాః
వసన్తస్సామన్తో మలయ మరుదాయోధన రథః
తథాప్యేకః సర్వం హిమగిరిసుతే కామపి కృపామ్
అపాఙ్గాత్తే లబ్ధ్వా జగదిద మనఙ్గో విజయతే !! (6)

హిమసుతా!పూల్విల్లు–తేనెటీగలెనారి–యయిదె శ
రములు–కందువరేడు తోడు– రణరథంబది కమ్మ గాడ్పు
ట్టి మదనుండరయ తానొక్కడేత్వదనిర్వాచ్య దృగ్చ
రమకృపాప్రాప్తుఁడై జగముల జయించు శక్తుఁడయ్యె గద!

ఈ కవితాప్రసాదుల ఆంధ్రీకరణము మనోజ్ఞము.

‘ధనుః పౌష్పం’ - “పూల్విల్లు!” - భలే! ‘వసంతస్సామంతః’ – మూల మెంత చక్కగానున్నదో అనువాదము కూడ నంతే చక్కగా – “కందువరేడు తోడు”. ‘ఆయోధనరథం’ – “రణరథ”మై సిద్ధమైనది! ‘అపాంగము’ - అను మూలము “అనిర్వాచ్యదృగ్చరమ” అగుట బహుధా ప్రశంసనీయము. మూలమునకిది వన్నెవెట్టుటే!

ప్రదీపజ్వాలాభిర్దివస కరనీరాజనవిధిః
సుధాసూతే శ్చన్ద్రోపల జలలవై రర్ఘ్య రచనా
స్వకీయైరమ్భోభిస్సలిల నిధిసౌహిత్యకరణమ్
త్వదీయాభిర్వాగ్భిస్తవ జనని!వాచాంస్తుతి రియమ్ (100)

అరుణునకు దివిటీ తోడ హారతెత్తినయటు లమృత
కిరణునికి చలువరాయి గీలునీరర్ఘ్యమిచ్చినటు
శరనిధికి స్వకీయ సలిల సౌహిత్యకరణముగూర్చు
సరణి నీవాక్కుల చేత జనని! పల్కిన నీ స్తుతి యిది!
అని కవితాప్రసాదుల తెనిగింపు.

"దినమణికిన్ నివాళియని దీపశిఖావలయమ్ము జూపుటల్
ఒనరగ చల్వరాతిజలమూని సుధాకరు కర్ఘ్యమిచ్చుటల్
వననిధి కందులోని సలిలమ్ముల తర్పణ మాచరించుటల్
జననిరొ! నీవొసంగిన వచస్తతిచే నిను ప్రస్తుతించుటల్"-
- అని బూదరాజు రాధాకృష్ణ గారి అనువాదము.

'ప్రదీపజ్వాల' – "దీపశిఖావలయ"మనుట బాగున్నది - దివిటీకన్న. తక్కిన ప్రసాదుగారి అనువాదము ప్రసాదగుణ మధురము.

అయ్యవారిస్తుతి శివానందలహరి. మరి - అమ్మవారి స్తుతి లలిత వంటివి దుర్గాస్తవమువంటి వెన్నో! కాని సౌందర్యలహరి అయ్యదృష్టిలో అమ్మ అందంపు ప్రశంస యనదగును. ఇంక సౌందర్యలహరి--అయ్య అమ్మల అద్వైతస్థితి స్తుతి! - అందుకే అమ్మయ్య!!

మూలము సౌందర్యలహరి. కాగ ప్రసాదుగారి అనువాదము కవితాప్రసాద సౌందర్య లహరియని తెల్పుటే ఈ నా వ్యాస తాత్పర్యము!

కవితాప్రసాద్ గారూ! కవిగా మీరు ప్రఖ్యాతులు. ఈ యనువాదముతో మీరు అనువక్తగా కూడ సుప్రసిద్ధులగుచున్నారు. మీకివే హార్దిక శుభకామనలు! నమస్కారములు!

నరసాపురం. **పొన్నపల్లి శ్రీరామారావు**
20.10.2025

మరల నిదేల యన్న..

శ్రీ మాత్రేనమః.

కవి పండిత ప్రవాచక లోకంలో జగద్గురువుల సౌందర్యలహరీ సుస్నాతులు కానివారు ఉండరంటే అతిశయోక్తి కాదు. ఆ కృతి కవితాకృతి, మాహాత్మ్యం అటువంటివి. ఎన్నెన్ని వ్యాఖ్యానాలు, ఎన్నెన్ని ప్రవచనాలు, ఎన్నెన్ని అనువాదాలు....అబ్బో.. వచ్చాయి...వస్తూనే ఉంటాయి. పోయినవి పోయాయి. ఉన్నవి ఉన్నాయి. మళ్ళీ నువ్వెందుకు? అంటే... అనేకమంది పుష్కర నదీ స్నానం చేస్తారు. వారు చేసారు గదా అని మనం మునక్కుండా ఉండలేం కదా! ఇదీ అట్లే. కదిలేదీ కదిలించేదీ నవ కవనానికి కావాలోయ్ అని ఒక కవి ఉవాచ. అలాంటిదే ఈ సౌందర్యలహరి. నేనూ ఉడుత శక్తితో, అమిత భక్తితో ఆదిశంకర వాణినే తెలుగులో వాగటానికి యత్నించాను. ప్రయత్నించాను. స్వమతి పరిణామావధి. ఈ కూత సఫలీకృతమో అసఫలీకృతమో అనే చింత లేదు నాకు. ఇది అమ్మ సంకల్పమే కాబట్టి. ప్రక్షిప్తములుగా పరిగణించబడుతున్న మూడు శ్లోకాలను విడిచి మిగతా నూరు శ్లోకాలనే గ్రహించటం జరిగింది. ఇది 'నుడి'మార్పు కాబట్టి వీలైనంతగా తెలుగు పదాలను వాడాను. ఉదాహరణకు ప్రదీపజ్వాల (శ్లో100) అనేదానికి దివిటీ అన్నాను. నీరాజనం అనేది పూజాంతంలో సర్వాలంకారయుక్తుడైన భగవంతుని ఆపాదమస్తకం భక్తులు దర్శించు కోవటానికి సమర్పించేది. దివిటీతో సూర్యుని చూపటానికి ప్రయత్నించటం అనే నా'నుడి' ఉంది కదా. ఇలా తెలుగు పదాలను కుదిరినంత మటుకు ఔచితీవంతంగా (నా ఊహమేరకు) ఉండేటట్లు ఎంపిక చేసుకొని ప్రయోగించటం జరిగింది.

నేను పద్యం, తర్వాతర్వాతెప్పుడో కొంచెం కవిత్వం లాంటిది కూడా, వ్రాయటం మొదలు పెట్టి ఆరవై ఏళ్ళు దాటింది. నా కెప్పుడూ ఈ తలంపే రాలేదు. ఆశ్చర్యకరంగా ఒక సందర్భంగా ఇటీవలే అది ఏలాగో కలిగింది. యథా మూలముగా మధ్యాక్కర పద్యాలుగా నుడిమార్పు చేయటానికి అమ్మ

కరుణయే ప్రేరణ. జగద్గురువుల కవితా వైదుష్యానికి సరిసమానంగా అనువాదం చేయ గలగటం, ఏ భాషలో నైనా, మహా మహా పండిత కవులకైనా అసంభవం. అనూహ్యం. నేనెంతట? ఆ లహరిలో కొన్ని బిందువులైనా ఈ నుడిమార్పులో చిలికి పఠితలను తడిపినట్లనిపిస్తే నే ధన్యుడనే. చాల పుస్తకాలలో శ్లోకాలలో అచ్చుతప్పులు బహుళంగా కన్పిస్తాయి. అంతర్జాలంలో ఐతే తప్పులకు కొదవే లేదు. ఈ కృతిలో అలాంటివి దొర్లకుండా అచ్చులో జాగ్రత్తపడి, పద్యాలెలా ఉన్నా, శ్లోకాలను నిర్దుష్టంగా పారాయణ యోగ్యంగా ఉండేటట్లు పొందుపరిచాము.

ఎప్పటి లాగే, ఈ రచనాసమయంలో నా అకాల వేధింపులను తట్టుకొంటూ, సంశయ నివృత్తి చేసిన, సంస్కృతాంధ్ర అచ్చతెనుగు శతావధాని, సత్కవి శేఖర, బ్రహ్మశ్రీ పాలపర్తి శ్యామలానందప్రసాద్‌గారికి ఎన్నెన్నో కృతజ్ఞతలు. కైమోడ్పులు.

కోరి, ధారావాహికగా దీనిని ప్రచురించిన, తెలుగులోకం పత్రికా సంపాదకులు శ్రీ బులుసు కామేశ్వరరావు గారికి బహుధా ధన్యవాదములు.

ఈ కృతికి తమ అభిప్రాయాలను దయచేసిన విద్వచ్ఛ్రేష్ఠులు కవి వతంస, మధురకవి శ్రీ బులుసు వేంకటేశ్వర్లు వారికి, ప్రముఖ సాహితీవేత్త, విశ్లేషకులు, మధుర వచస్వి ఆచార్య డా. పొన్నపల్లి శ్రీరామారావు గారికి అనేకానేక కృతజ్ఞతా పూర్వక నమోవాకములు. ఇదీ అమ్మ సంకల్పమే. వారి ఎడ అమ్మ ప్రసన్నురాలై ఐహికాముష్మిక సిద్ధి అనుగ్రహించాలని ప్రార్థిస్తున్నాను.

అయాచితంగా దీనిని తమ తలిదండ్రుల జ్ఞాపకార్థంగా అచ్చు వేయించటానికి పూనుకొన్న శ్రీ GSRD ప్రసాద్, (Retd DGM, ONGC) గారికి ధన్యవాదములు. శ్రీమాత అనుగ్రహం, తల్లిదండ్రుల ఆశీస్సులు వారి కుటుంబానికి రక్షగా సదా లభించును గాక.

ఈ “సొబగు కడలి”ని అందంగా DTP చేసిన కవి శ్రీ విట్టుబాబు గారికి బహు ధన్యవాదములు. స్వస్తి.

రాజమహేంద్రవరము **కవితా ప్రసాద్**
విశ్వావసు దీపావళి

శ్రీమచ్ఛంకర భగవత్పాద విరచిత

సౌందర్యలహరి

(నుడిమార్పు)

మధ్యాక్కరలు

ఉపక్రమము

శ్రీ గణేశ గుహుల మ్రొక్కి శ్రీమాతృ సౌందర్య లహరి
నేఁగూడఁ దెనిగింపఁగ మదినిఁ దెగించి మునుకొంటి! నమ్మ
క్రేగంటి చూపుఁ బయిఁ బ్రసరించి తిరోధానము వఱ
కాఁగకుండఁ ద్వర నీ జీవు ననుమతింపఁ దన లోఁగలికి! 1

నీ ప్రేరణ కతన నిట్లు నేఁ బూనితినిఁ దల్లి! కొనుత
సప్రశ్రయమ్మీ కృతి కవి సంఘాత చిత్తవృత్తిఁ గదు!
నా ప్రాక్తనపుఁ గర్మఫలము నశనమై నినుఁజేరఁ గాక
యే ప్రయోజన మడుగు దిఁక నీదేహ ముడుగు ప్రాయమున! 2

శ్లో. శివశ్శక్త్యా యుక్తో యది భవతి శక్తః ప్రభవితుం
నచే దేవం దేవో నఖలు కుశలః స్పన్దితు మపి ।
అతస్త్వా మారాధ్యాం హరిహర విరఞ్చాదిభిరపి
ప్రణన్తుం స్తోతుం వా కథమకృత పుణ్యః ప్రభవతి ॥ 1

తా. శివుడు శక్తి ఐన నీతో కలిసియున్నప్పుడు మాత్రమే జగత్ సృష్టిని చేయ గలుగుచున్నాడు. కానిచో స్పందించుటకు కూడా అసమర్థుడు కదా. హరి హర బ్రహ్మాదుల చేత ఆరాధించబడు నీకు, పుణ్యము చేయనివాడు నమస్కరించుట, స్తుతించుట ఎలా చేయగలడు ?

శ్లో. తనీయాంసం పాంసుం తవ చరణ పఙ్కేరుహ భవం
విరిఞ్చి స్సఞ్చిన్వన్ విరచయతి లోకా నవికలమ్ ।
వహత్యేనం శౌరిః కథమపి సహస్రేణ శిరసాం
హర స్సఙ్క్షుద్యైనం భజతి భసితోద్ధూలన విధిమ్ ॥ 2

తా. తల్లీ! నీ పాదపద్మముల నుండి అతి చిన్న ధూళికణమును గ్రహించి బ్రహ్మ దేవుడు ఈ లోకాలను లోపరహితంగా సృష్టిస్తున్నాడు. విష్ణువు దానినే తన వేయితలలపై ప్రయత్న పూర్వకంగా ధరించుచున్నాడు. హరుడు దానిని చక్కగా మెదిపి భస్మధారణ చేయుచూ నిన్ను సేవిస్తున్నాడు.

శ్లో. అవిద్యానా మన్తస్తిమిర మిహిరద్వీప నగరీ
జడానాం చైతన్యస్తబక మకరన్దస్రుతి ఝరీ ।
దరిద్రాణాం చిన్తామణి గుణనికా జన్మజలధౌ
నిమగ్నానాం దంష్ట్రా మురరిపు వరాహస్య భవతి ॥ 3

తా. అమ్మవారి పాదధూళి మనసులోని అజ్ఞానపు చీకట్లను పారద్రోలు సూర్యనగరి. మందమతులకు చైతన్యమనే పూలగుత్తులనుండి వచ్చు తేనె ప్రవాహము. దరిద్రులకు సకలసంపదలను ప్రసాదించు చింతామణుల మాల వంటిది. అది సంసారసాగరమున మునిగియున్నవారలను ఉద్ధరించు నట్టి మురారి ఆదివరాహరూపము నోటి కోఱ వంటిది.

శివుఁడు శక్తినిఁ గూడినపుడె సృష్టినిఁ జేయు పోడిమి త
న వశమౌ నటుఁ గాక యుండినం గోల్పడుఁ దన చైతన్య
మె! విరించి హరిహరాదులు నమించు నిన్ నుతి నతుల్ సల్ప
నవునెటు శక్తుఁడు పున్నియ మొనర్పనట్టి వాఁడకట! 1

రవయంత మాత్రమును గొని బ్రహ్మ నీ పదపద్మ ధూళి
భువనాల పరిపూర్ణ సృష్టి పొనరించు చుండెగ! విష్ణు
వు వహించు చుండెగ దానిఁ బూని వే తలలపై! నలిపి
శివుఁడు దానిఁ దన మైపూఁతఁ జేసి నిన్గొల్చు చుండెఁ గద! 2

పూత! త్వత్పల్లవలేశపుం ధూళి లోచీఁకు పాలి
యౌ తాపన ద్వీప నగరి యజ్ఞానులకు! జడుల కది
చైతన్య కుసుమగుచ్ఛ మధు స్రవఝరి! చింతామణి సరి
చేతిబోడులకు! సంసారసింధువున్ మున్గిన వారి
కా తుమురు మురరిపు కిటి హాలువగు సముద్ధరింప! 3

(తుమురు=ధూళి. కిటి=పంది. హాలువు=కోర)

శ్లో. త్వదన్యః పాణిభ్యా మభయవరదో దైవతగణః
త్వమేకా నైవాసి ప్రకటిత వరాభీత్యభినయా ।
భయాత్ త్రాతుం దాతుం ఫలమపి చ వాఞ్ఛాసమధికం
శరణ్యే లోకానాం తవ హి చరణావేవ నిపుణౌ ॥ 4

తా. ఇతర దేవతలు తమ తమ చేతులతో అభయ, వరదముద్రలు ధరించి యున్నారు. నీవు మాత్రము ఆ విధంగా వరద, అభయ ముద్రలు ప్రకటించుట లేదు. కారణమేమనగా భయమునుండి రక్షించుటకు, కోరిన దాని కంటే ఎక్కువగానే ఫలములిచ్చుటకు సమస్త లోకములకు శరణ్యములైన నీ పాదములే సమర్థములైనవి కదా!

శ్లో. హరిస్త్వామారాధ్య ప్రణతజన సౌభాగ్యజననీం
పురా నారీభూత్వా పురరిపుమపి క్షోభమనయత్।
స్మరోఽపి త్వాం నత్వా రతినయన లేహ్యేన వపుషా
మునీనామప్యన్తః ప్రభవతి హి మోహాయ మహతామ్ ॥ 5

తా. సేవించు జనులకు సౌభాగ్యాలు ప్రసాదించే తల్లీ! పూర్వము హరి నిన్ను ఆరాధించి స్త్రీగా మారి త్రిపురాసురులను సంహరించినట్టి ఆ పరమేశ్వరునే కలత పొందించినాడు. రతీదేవి కన్నులకుమాత్రమే అగపడు శరీరముతో ఉండే మన్మథుడు కూడా నీకు నమస్కరించి మహామునులను సైతము మోహావేశులుగా చేయుచున్నాడు.

శ్లో. ధనుః పౌష్పం మౌర్వీ మధుకరమయీ పఞ్చ విశిఖాః
వసన్తః సామన్తో మలయమరు దాయోధనరథః ।
తథాప్యేకః సర్వం హిమగిరిసుతే కామపి కృపామ్
అపాఙ్గాత్తే లబ్ధ్వా జగదిద మనఙ్గో విజయతే ॥ 6

తా. హిమాద్రితనయా! విల్లేమో పూలతో చేయబడినది. ఆ వింటికి తుమ్మెదల బారు అల్లెతాడు. అయిదే బాణములు, అవి కూడా పుష్పములే. మలయమారుత పవనము యుద్ధ రథము. వసంతుడు సహాయకుడు. అయినప్పటికీ మన్మథుడు తానొక్కడై కూడా నీ క్రేగంటి చూపు వల్ల చెప్పలేనంత కృపను పొంది, ఈ జగత్తునంతటినీ జయించుచున్నాడు.

సకల దేవతలు చేతులను జౌతఁగ వరదాభయములు
ప్రకటింప వీవొకర్తయె పెర సురల బలె వరదాభ
య కరముల్ లోకశరణ్య! యడ్గులీవియ సమర్థమ్ము
లు కద భయముఁ బాపఁ గోర్కులు సమధికముగ నీడేర్ప! 4

(చౌతు=తాల్పు)

నతజన సౌభాగ్య జనని! నాతిగ మారి నిన్గొలిచి
గతమున హరి పురహరునిఁ గామవశుంజేసి కలఁచె!
రతి నయనామృత రూప లబ్ధుఁడై నిన్నమించి ముని
మతులఁ గూడ మరుఁడు మోహమందు ముంచెడు దిట్టఁడయ్యె! 5

హిమసుతా! పూల్విల్లు! తేనెటీఁగలె నారి! యయిదె శ
రములు! కందువఱేఁడు తోడు! రణరథంబది కమ్మగాడ్ప
ట్టి మదనుండరయఁ దానొక్కఁ డే త్వదనిర్వాచ్య దృగ్బ
రమ కృపాప్రాప్తుఁడై జగముల జయించే శక్తుఁ డయ్యెఁ గద! 6

(కందువఱేడు = వసంతుడు, కమ్మగాడ్పు = మలయమారుతము)

శ్లో. క్వణత్కాఞ్చీ దామా కరికలభ కుమ్భస్తన నతా
పరిక్షీణా మధ్యే పరిణత శరచ్చన్ద్రవదనా ।
ధనుర్బాణాన్ పాశం సృణిమపి దధానా కరతలైః
పురస్తాదాస్తాం నః పురమథితు రాహోపురుషికా ॥ 7

తా. సవ్వడిచేయు చిరుమువ్వల వడ్డాణము ధరించునది, గున్న ఏనుగు కుంభ స్థలము వంటి స్తనములు కలిగినది, సన్నని నడుము కలిగినది, శరత్కాల పూర్ణచంద్రుని వంటి ముఖము కలిగినది, చేతులలో విల్లమ్ములు, పాశాంకుశములను ధరించినది, త్రిపురాంతకుని అహంతా స్వరూపము అయినట్టిది అగు అంబిక మాముందు కనపడును గాక.

శ్లో. సుధాసిన్ధోర్మధ్యే సురవిటపివాటీ పరివృతే
మణిద్వీపే నీపోపవనవతి చిన్తామణి గృహే ।
శివాకారే మఞ్చే పరమశివ పర్యఙ్క నిలయాం
భజన్తి త్వాం ధన్యాః కతిచన చిదానన్దలహరీమ్ ॥ 8

తా. అమృత సముద్రము మధ్య భాగమున కల్ప వృక్షములచే చుట్టబడియున్న మణిద్వీపంలో కదంబవృక్షాల తోటలో చింతామణులతో నిర్మించబడిన గృహము నందు శివుని రూపముగా గల మంచమున పరమశివుని తొడపై ఆసీనురాలివైన జ్ఞానానంద ప్రవాహ రూపిణియగు నిన్ను కొందరు ధన్యులు మాత్రమే సేవించ గల్గుచున్నారు.

శ్లో. మహీం మూలాధారే కమపి మణిపూరే హుతవహం
స్థితం స్వాధిష్ఠానే హృది మరుత మాకాశ ముపరి।
మనోఽపి భ్రూమధ్యే సకలమపి భిత్వా కులపథం
సహస్రారే పద్మే సహ రహసి పత్యా విహరసే॥ 9

తా. అమ్మా! పృథ్వీతత్త్వముగా మూలాధార చక్రమున, జలతత్త్వముగా మణిపూర చక్రమున, అగ్ని తత్త్వముగా స్వాధిష్ఠాన చక్రమున, వాయు తత్త్వముగా అనాహత చక్రమున, ఆకాశ తత్త్వముగా విశుద్ధ చక్రమున, మనస్తత్వముగా ఆజ్ఞా చక్రమున ఉండి ఆ పై సుషుమ్నా మార్గము ద్వారా సహస్రార చక్రమును చేరి, పతి యైన పరమేశ్వరునితో కలసి విహరించుచున్నావు.

గలగలమను గజ్జె కమరు, కరిపోత కుంభ స్తనభర
తల నత, నవసిన నడుము, తరళ శరత్పూర్ణ శశిక
ళల మోము, కులుల విల్లమ్ము లంకుశ పాశములు ఘటి
యిలఁ, ద్రిపురహర పౌరుష ప్రకృతి పొల్చుఁ గాత మా కెదుట! 7
(కమరు=ఒడ్డాణము. కులి=చేయి)

అమృత సముద్రము మధ్య నమరవృక్షపుఁ దోఁపులకు న
డిమ మణిద్వీపమందునఁ గడిమి వృక్షముల తోఁట యంత
రమునఁ జింతామణి మందిరాన శివాకార మంచ
కముఁ బరమశివోరు విరవుగాఁ జిదానందతరంగ
కముగ నున్న నిను సేవించేఁగల్గు కొందరె ధన్యులు గద! 8

నీవు మూలాధారమందు నేల, నీరు మణిపూరమున,
నీవు స్వాధిష్ఠానమందు నిప్పనాహతమున గాలి
నీవు విశుద్ధచక్రమున నింగి, ఆజ్ఞాచక్రమందు
నీవు మనసు, సుషుమ్నామనిన్ వాని భేదించి చేరి
నీవు సహస్రారచక్ర నివసత్పతిన్ రమింతువుగ! 9
(అమని=త్రోవ)

శ్లో. సుధాధారాసారైః చరణయుగళాన్త ర్విగళితైః
ప్రపఞ్చం సిఞ్చన్తీ పునరపి రసామ్నాయ మహసః ।
అవాప్య స్వాం భూమిం భుజగనిభ మధ్యుష్ట వలయం
స్వమాత్మానం కృత్వా స్వపిషి కులకుణ్డే కుహరిణి ॥ **10**

తా. నీ రెండు పాదముల మధ్యనుండి ప్రవహించిన అమృతధారా వర్షముతో డెబ్బది రెండు వేల నాడుల ప్రపంచమును (శరీరమును) తడుపుచూ తిరిగి (సహస్రారములోని) అమృతరూపుడైన చంద్రుని వీడి, మరల సూక్ష్మ రంధ్రం కలిగిన సుషుమ్నా నాడి మొదలున ఉన్న మూలాధార చక్రమును చేరి అందు నిజస్వరూపమయిన సర్పరూపముతో తామర కాడ దారమంత సన్నగా (మూడున్నర) చుట్టలుగా చుట్టుకొని కుండలినీ శక్తివై నిద్రించుచున్నావు.

శ్లో. చతుర్భిః శ్రీకణ్ఠైః శివ యువతిభిః పఞ్చభిరపి
ప్రభిన్నాభిః శమ్భో ర్నవభి రపి మూలప్రకృతిభిః।
చతుశ్చత్వారింశ ద్వసుదళ కళాశ్ర త్రివలయ
త్రిరేఖాభిస్సార్ధం తవ శరణకోణాః పరిణతాః ॥ **11**

తా. నాలుగు శివచక్రాలు, వేరుగా ఐదు శక్తి చక్రాలు తొమ్మిది మూలప్రకృతులు అష్టదళ, షోడశదళ, త్రి వలయ (మేఖల), త్రి (భూపుర) రేఖలతో, నీ శ్రీచక్ర యంత్రము నలభై నాలుగు అంచులతో (కోణములతో) నాలుగు శివ ఐదు శక్తి సంబంధ నవచక్రాత్మకమై ఉభయరూపముగ ఏర్పడినది.

నీ పదద్వయ మధ్యమునఁ జినికి కురిసెడు సుధ తోడ
నీపాంచ భౌతికపున్ మెయినిఁ గల నాడుల్ దడుపుచే
నా పై నమృత రూపకాంతుఁడౌ చంద్రుని విడి స్వకీయ
మౌపృథ్విఁ జేని నిజాహి వలయంబూని సూక్ష్మరంధ్ర యుత
మై పరఁగు సుషుమ్న మొదల యాధార చక్రము మధ్య
స్వాపిలు దీవు గద జలజాత తంత్వాకృతి తోడ! 10

(స్వాపిలు=నిద్రించు)

శివులు నల్వురును దద్భిన్న శివశక్తు లేన్గురి తోడ
నవ మూలప్రకృతులును నిరు నాల్గు, నాల్నాల్గు దళములు
త్రివలయములు త్రిరేఖలు త్వదీయ శ్రీయంత్ర మందున న
లువది నాలుగవు కోణముల రూపముగఁ బరిణమించె! 11

శ్లో. త్వదీయం సౌన్దర్యం తుహినగిరి కన్యే! తులయితుం
కవీన్ద్రాః కల్పన్తే కథ మపి విరిఞ్చి ప్రభృతయః।
యదాలోకౌత్సుక్యా దమరలలనా యాన్తి మనసా
తపోభిర్దుష్ప్రాపామపి గిరిశ సాయుజ్య పదవీమ్॥ **12**

తా. ఓ హిమవత్పర్వతరాజ తనయా! నీ సౌందర్యమును ఇట్టిదని పోల్చి చెప్పుటకు బ్రహ్మదేవుడు మొదలయిన కవి పుంగవులు కూడా సమర్థులు కాలేకున్నారు. దేవతాస్త్రీలు కూడా నీ అందమును చూచు కుతూహలముతో ఎంతో తపస్సు చేసినప్పటికీ దుర్లభమైన శివైక్యమును మనస్సులోనే పొందుచున్నారు. (అమ్మవారి పూర్తి సౌందర్యము సమీపమునుంచి చూచుటకు కేవలం సదాశివుడొక్కనికే సాధ్యము కాబట్టి వారు శివసాయుజ్యం పొంద కోరుచున్నారు)

నరం వర్షీయాంసం నయన విరసం నర్మసు జడం
తవాపాఙ్గాలోకే పతిత మనుధావన్తి శతశః।
గళద్వేణీబన్ధాః కుచకలశ విస్రస్త సిచయాః
హఠాత్త్రుట్యత్కాఞ్చ్యో విగళిత దుకూలా యువతయః॥ **13**

తా. ముసలివాడైనా, వెగటైన రూపం కలవాడైనా, సంసార కార్యానికి పనికి రాని జడుడైనా నీ క్రేగంటి చూపు పడినచో చాలు ఆ పురుషునికై వందల కొలది మదవతులు తమ జుట్టు ముడులు విడిపోవుచున్ననూ, పయ్యెదలు జారిపోవుచున్ననూ, బంగారు మొలనూలులు విడి పడిపోవుచున్నా పట్టించు కోకుండా వెంటపడుచున్నారు కదా!

మంచుగుబ్బలి ఝులా! యెటు సమర్థులౌఁ బోలించేఁగా వి
రించాది కవివరుల్ సాటి లేని నీ సొబగును? వేల్పు
టించేఁబోఁడులు కొంద్రు, కుతివహించి నీ యతిలోక శోభఁ
గాంచేఁ, దపోదుర్లభమవు గౌరీశ సహాయోగ మెదనె! 12

(ఝుల=కూతురు; బాలిక)

అరగడమైనఁ, జూచేట కనాకారి యైన, రంతునకు
నిరుపయోగియె యైన నరుఁడు నీదు నేత్రాంచల దృష్టి
కొఱలఁగ యువతులు నూర్లు, కొప్పులు విడ, నీవు లూడ,
జేరగఁ జేన్గుండల పైఁట, సడలఁ గాంచు లనుగమింత్రు! 13

(అరగడము=ముదుసలి)

శ్లో. క్షితౌ షట్పఞ్చాశ ద్ద్విసమధిక పఞ్చాశ దుదకే
హుతాశే ద్వాషష్టి శ్చతురధిక పఞ్చాశదనిలే ।
దివి ద్విష్షట్త్రింశ న్మనసి చ చతుష్షష్టిరితి యే
మయూఖా స్తేషామ ప్యుపరి తవ పాదామ్బుజ యుగమ్ ॥ 14

తా. సాధకుని దేహమందు భూ తత్వముతో ఉన్న మూలాధారమునందు ఏబది ఆరు, జల తత్వముతో ఉన్న మణిపూరము నందు ఏబది రెండు, అగ్ని తత్వమగు స్వాధిష్ఠానమునందు అరువది రెండు, వాయుతత్వముతో కూడిన అనాహతమునందు ఏబది నాలుగు, ఆకాశతత్వమయిన విశుద్ధ చక్రమునందు డెబ్బది రెండు, మనస్తత్వముతో కూడిన ఆజ్ఞాచక్రమందు అరువది నాలుగు కిరణములతో వెలసి వాటి అన్నిటి కంటే పై భాగమున ఉండు సహస్రదళచక్రము మధ్యనున్న బైందవ స్థానమున నీ యొక్క పాదముల జంట వ్యవస్థితమై యున్నది.

శ్లో. శరజ్జ్యోత్స్నా శుద్ధాం శశియుత జటాజూట మకుటాం
వరత్రాసత్రాణ స్ఫటిక ఘుటికా పుస్తక కరామ్ ।
సకృన్నత్వా న త్వా కథమివ సతాం సన్నిదధతే
మధుక్షీర ద్రాక్షా మధురిమ ధురీణాః ఫణితయః ॥ 15

తా . శరత్కాలమునందుండు వెన్నెల వలె నిర్మల దేహము కల దానవు, నెలవంకతో కూడిన జడ ముడి కిరీటము ఉన్న దానవు, కోరికలు తీర్చు వరముద్ర, భయమును పోగొట్టు అభయముద్ర, స్ఫటిక పూసల జపమాల, పుస్తకములను చేతులందు ధరించిన యట్టి నిన్ను ఒక్క మారైనా సరే నమస్కరించు సజ్జనులకు తేనె, పాలు, ద్రాక్ష పండ్ల యొక్క మధురత్వమును ఇముడ్చుకొను వాక్కులు రాకుండా యెట్లుండును?

ఏఁబది యాఱు నేలఁ, బయి నేఁబది రెండును నీట,
నా బడి నఱువది రెండు నగ్గినిఁ, బయి గాలి యందు
నేఁబది నాలుగు, నింగి నెడ్డల డెబ్బది రెండు
నా బెరఁ నఱువది నాల్గునౌ రోచులకుఁ బైన నుండు
నా బైందవం బందు వెలసి యడుగు తమ్ముల దువ నీది! 14

శరదృత్వకల్కాసరణిని స్వచ్ఛమై, చంద్రమసుం డ
మరిన జటాజూట మకుట మస్తముఁ, జేతుల నభయ
వరద ముద్రలు పుస్తకమ్ము స్ఫాటిక జప తావళమ్ము
ధరియించి యొప్పు నిను నొక తడవైన మ్రొక్కు సద్గుణి క
లరకున్నొ ద్రాక్ష పాల్దేనెల మధురిమ వహించే పల్కు! 15

(అకల్క=వెన్నెల)

శ్లో. కవీన్ద్రాణాం చేతః కమలవన బాలాతపరుచిం
భజన్తే యే సన్తః కతిచి దరుణా మేవ భవతీమ్।
విరిఞ్చి ప్రేయస్యా స్తరుణ తర శృఙ్గార లహరీ
గభీరాభి ర్వాగ్భి ర్విదధతి సతాం రఞ్జన మమీ ॥ 16

తా. కవి శ్రేష్ఠుల మనస్సులనెడి తామర సమూహాల పట్ల ఉదయ సూర్యుని కాంతివగు అరుణ అను పేరుగల నిన్ను ఏ కొందరు సత్పురుషులు సేవించు చున్నారో వారు బ్రహ్మదేవుని భార్య అగు సరస్వతీదేవి యౌవన శృంగార రస ప్రధాన గంభీరములైన వాక్కులతో సత్పురుషుల హృదయాలను రంజింప చేయుదురు కదా!

శ్లో. సవిత్రీభిర్వాచాం శశిమణిశిలాభఙ్గరుచిభిః
వశిన్యాద్యాభిస్త్వాం సహ జనని సఞ్చిన్తయతి యః।
స కర్తా కావ్యానాం భవతి మహతాం భఙ్గి రుచిభిః
వచోభిర్వాగ్దేవీ వదన కమలామోదమధురైః॥ 17

తా. అమ్మా! చంద్ర కాంత శిల ముక్కల కాంతి వంటి కాంతి కలిగి వశిన్యాది అష్ట శక్తులతో కలిపి నిన్ను ఎవ్వడు చక్కగా ధ్యానము చేయునో అతడు (కాళిదాస వ్యాసాదులు మొదలుగా గల) మహాత్ముల రచనల వలె మనోహరములయినట్టి సరస్వతీదేవి ముఖకమలము యొక్క పరిమళములు వెదజల్లు రచనలు చేయుటకు సమర్థత పొందుచున్నాడు కదా!

శ్లో. తనుచ్ఛాయాభిస్తే తరుణతరణి శ్రీ సరణిభిః
దివంసర్వా ముర్వీ మరుణిమ నిమగ్నాం స్మరతి యః।
భవన్త్యస్య త్రస్య ద్వనహరిణ శాలీన నయనాః
సహోర్వశ్యా వశ్యాః కతికతి న గీర్వాణగణికాః॥ 18

తా. ఉదయకాల సూర్యుని ఎఱ్ఱని శోభను పోలిన శోభ కలిగిన నీ శరీరపు టెఱ్ఱదనముతో ఈ నేల నింగి మధ్యలో సర్వమూ నిండినట్లు భావించి ఎవ్వరు పూజించుచున్నారో అట్టి వానికి, తొట్రుపాటు పడుచూ అడవుల యందుండే లేళ్ళ బెదురు కన్నుల వంటి సిగ్గుపడే కన్నులు కల ఊర్వశి మొదలగు దేవతా స్త్రీలు సైతము ఎందరైనను లోబడుదురు గదా.

కయిసరుల యెడఁదలనెడు కమల వనముల పాలిటి యు
దయసూర్యకాంతి నిన్నరుణఁ దల్చు పుణ్యాత్ముల్ విరించి
ప్రియభామిని పడుచేదనపు శృంగార లహరీ గభీరి
మయుత వాగ్ఝరుల సత్పురుష మతిరంజకు లవుదురు గద! 16

(కయిసరుడు= కవి శ్రేష్ఠుడు)

క్రొన్నెల రాతి తునుకల కోపు భాసిలు వశిన్యాదు
లన్న వాగ్జననుల తోడ నమ్మరో! నిన్నెస చింత
న న్నెఱపెడు వాఁడు వాకునాతి మొగము దమ్మి తావి
చెన్నింపగు నొడుల కృతులఁ జేయఁగల్గు మహాకవులటు! 17

(క్రొన్నెలరాయి=చంద్రకాంత శిల. కోపు=విధము. వాకునాతి=సరస్వతి)

బాలసూర్యుని భాతి భాతి భాసిల్లు నీ మేని ప్రభలు
నేల నింగి సకలము నరుణిమ తోడ ముంచెత్తి నట్లు
లోలోఁ దలంచే వానికిని లోఁబడరొ బెదరు లేండ్ర
ఈలకన్నేల్పు స్త్రీ లెంద రెందరే నూర్వశి మొదలు! 18

(ఈల=సిగ్గు)

శ్లో. ముఖం బిన్దుం కృత్వా కుచయుగ మధ స్తస్య తదధో
హరార్ధం ధ్యాయేద్యో హరమహిషి తే మన్మథ కలామ్।
స సద్యః సజ్క్షోభం నయతి వనితా ఇత్యతిలఘు
త్రిలోకీ మప్యాశు భ్రమయతి రవీన్దుస్తన యుగామ్॥ 19

తా. అమ్మా! పరమశివుని పత్నీ! శ్రీచక్రం లోని బిందువును నీ ముఖముగాను, దాని క్రింది భాగమును స్తనయుగము గాను, ఆ క్రింద (త్రికోణములో) శివుని శరీరంలోని సగమైన శక్తిని సంభావించి, కామకలాబీజమును ఉపాసించు వానికి స్త్రీలందరినీ మోహపెట్టుట అతి సులభమైన పని కాగా రవి చంద్రులు స్తన యుగముగా గల త్రిలోకచయము అనే స్త్రీని మోహభ్రమకు గురిచేయగలుగుట కష్టమైన పనేమీ కాదు.

శ్లో. కిరన్తీ మజ్గేభ్యః కిరణ నికురుమ్బామృతరసం
హృది త్వా మాధత్తే హిమకరశిలామూర్తి మివ యః।
స సర్పాణాం దర్పం శమయతి శకున్తాధిప ఇవ
జ్వరప్లుష్టాన్ దృష్ట్యా సుఖయతి సుధాధార సిరయా॥ 20

తా. పాదముల మొదలు తల వరకు శరీరము అంతటి నుండి ప్రసరించుచున్న వెలుగు కిరణాల సమూహము అనే అమృతమును కురిపించుచున్న చంద్రకాంత శిలామూర్తిగా నిన్ను మదిలో భావించి ఏ సాధకుడు ప్రార్థించుచున్నాడో అట్టి వాడు గరుత్మంతుని వలె పాముల నుండి వెలువడుచున్న విషమును హరింప చేయగల్గుచున్నాడు. జ్వరముతో బాధింపబడు వానిని అమృతము ధారగా కలిగిన తన నాడుల యొక్క చల్లని చూపుచేత జ్వరబాధను తగ్గించి సుఖమును కలుగ చేయుచున్నాడు కదా!

బిందువును ముఖముగా వివేచించి పాలిండ్ల దోయిఁ
గ్రిందున నున్నటుల్ దానికిం గ్రిందున సివుసామేని
వందించి త్వత్కామకళ నుపాసించే వాఁడో హరసతి!
పొందించేనన నెద కలఁత ముదితల కలఁతియ యగు! ర
వీందు కుచయుగ లోక త్రయినె వడి భ్రమను ముంచేఁగద! 19

(సివుసామేను=పార్వతి)

ఎల్ల యంగాల వెల్గుల యమృతమును దొల్కరించే నిను
నుల్లమున నెలఱా రూపు నుంచి స్మరించే నాతండు
బొల్లిపులుఁగు బలె సర్పముల పీఁచే మణఁచే, నమృతము
వెల్లివాఱెడి నాడి చూడ్కి వేఁకి తప్తులకు సుఖమిడు! 20

(నెలఱా=చంద్రకాంత శిల. బొల్లిపులుగు=గరుత్మంతుడు. వేఁకి=జ్వరము; తాపము)

శ్లో. తటిల్లేఖాతన్వీం తపనశశి వైశ్వానరమయీం
నిషణ్ణాం షణ్ణామ ప్యుపరి కమలానాం తవ కలామ్ ।
మహాపద్మాటవ్యాం మృదిత మలమాయేన మనసా
మహాన్తః పశ్యన్తో దధతి పరమానన్ద లహరీమ్॥ 21

తా. అమ్మా! మెరపు తీగవలె సూక్ష్మముగా పొడవుగా ఉండి, సూర్య, చంద్ర, అగ్ని రూపాత్మకవై ఆరు చక్రాల పైన సహస్రార కమలము నందు కూర్చున్న నీ కళను, (అవిద్య అహంకారము మొదలగు) మాయలను విడిచి దర్శించు చున్న మహాత్ములు పరమానంద ప్రవాహగతులౌచున్నారు కదా!

శ్లో. భవాని త్వం దాసే మయి వితర దృష్టిం సకరుణా
మితి స్తోతుం వాంఛ న్కథయతి భవాని త్వమితి యః ।
తదైవ త్వం తస్మై దిశసి నిజసాయుజ్య పదవీం
ముకున్ద బ్రహ్మేన్ద్రస్ఫుట మకుట నీరాజిత పదామ్॥ 22

తా. అమ్మా! భవానీ! నీ యొక్క దాసుడనయిన నా మీద నీ యొక్క దయతో కూడిన చూపులు ప్రసరించుమని వేడుటకు సిద్ధపడి అమ్మా! భవానీ! అని రెండు మాటలు నోటి నుండి వచ్చీ రాగానే, (అభ్యర్థన చేయుట పూర్తి కాకుండానే) బ్రహ్మ విష్ణువు ఇంద్రుడు మొదలగువారి కిరీటములచే నీరాజనము పొందుచున్న పాదపద్మములు గల నీ సాయుజ్యమును అనుగ్రహించు చున్నావు కదా!

శ్లో. త్వయా హృత్వా వామం వపు రపరితృప్తేన మనసా
శరీరార్ధం శమ్భో రపరమపి శఙ్కే హృతమభూత్।
యదేతత్ త్వద్రూపం సకలమరుణాభం త్రిణయనం
కుచాభ్యా మానమ్రం కుటిల శశిచూడాల మకుటమ్॥ 23

తా. నీవు శివుని శరీరము యొక్క ఎడమ భాగమును హరించి కూడా తృప్తి పడక మిగిలిన కుడి భాగమును కూడా అపహరించినావేమో యని శంక కల్గుచున్నది. కారణమమేమనగా నీ రూపము మొత్తము ఎఱ్ఱని కాంతి కలదియు మూడు కన్నులు కలదియు కుచ భారముచే వంగినదియు అయి నెలవంకను తలపైన భూషణముగా ధరించినట్లు కనిపించుచున్నది కదా!

సన్నని మెఱపుఁదీఁగ వలె చంద్రసూర్యాగ్ని మయ కళ,
నిన్నాఱు కమలముల పయిని న్మహా పద్మవనమున
నున్న దాని, నొనరించి మనమొగి మలమాయా రహితము
గ, న్నుతాత్ములు గన్చు నుంద్రుగ పరమానంద లహరిని! 21

ఓ భవానీ! నీవు గరుణనొప్పు నీ చూపు నీ దాసు
పై భూరి నెఱపంగదె యని ప్రస్తుతించి యగుదు నేను
"నో భవానీ! నీవ"న సరి! యొసఁగుదు సాయుజ్య పదవి
భూభృదింద్రాబ్జజ మకుటముల నివాళులెలము పదము! 22

ఎడముకొని శివుసామేని నెడమపా లాపోవక మెయిఁ
గుడి సగముం గూడ పుచ్చుకొంటివని మతింతు! నెల్ల
యొడ లెఱ్ఱని జిగితో రెండునొక్క కండ్లఁ జేను బరువున
మడఁగుచే నెలవంక తొడ వమరి తలనున్న కోపదియు! 23

(ఎడముకొను=ఆక్రమించు; సామేను=సగము దేహము; ఆపోవక=తృప్తిచెందక; మతించు; అంచనావేయు; మడఁగు= వంగు; కోపు: కారణము)

శ్లో. జగత్సూతే ధాతా హరిరవతి రుద్రః క్షపయతే
తిరస్కుర్వన్నేతత్ స్వమపి వపురీశ స్తిరయతి।
సదా పూర్వః సర్వం తదిద మనుగృహ్ణాతి చ శివః
తవాజ్ఞా మాలమ్బ్య క్షణచలితయో ర్భ్రూలతికయోః॥ 24

తా. బ్రహ్మ ఈ జగత్తును సృష్టించుచున్నాడు. విష్ణువు సంరక్షించుచున్నాడు. రుద్రుడు లయము చేయుచున్నాడు. మహేశ్వర తత్వమయిన ఈశ్వరుడు ఈ ముర్వురనూ తనలో లయము చేసుకొని తన యొక్క శరీరమును కూడా సదాశివుని యందు లయము చేయుచున్నాడు. సదాశివ తత్వమయిన సదా-శివుడు క్షణ మాత్రము చలించిన నీ లతలవంటి కనుబొమ్మల అనుజ్ఞను స్వీకరించి మరల బ్రహ్మవిష్ణు రుద్ర సహిత జగత్తును సృష్టించుచున్నాడు కదా!

శ్లో. త్రయాణాం దేవానాం త్రిగుణ జనితానాం తవ శివే
భవేత్పూజా పూజా తవ చరణయోర్యా విరచితా।
తథాహి త్వత్పాదోద్వహన మణిపీఠస్య నికటే
స్థితాహ్యేతే శశ్వన్ముకుళిత కరోత్తంస మకుటాః ॥ 25

తా. శివా! నీ సత్వరజో స్తమో గుణములతో జనించిన త్రిమూర్తులకు నీ పాదములకు జరిగిన పూజయే వారికి కూడా పూజగా అగుచున్నది. అది సమంజసమే కదా! ఎందువలన అనగా వారు నీ పాదములను వహించిన మణి పీఠము వద్ద ముకుళిత హస్తములతో సదా వర్తించుచున్నారు కదా!

శ్లో. విరిఞ్చిః పఞ్చత్వం వ్రజతి హరిరాప్నోతి విరతిం
వినాశం కీనాశో భజతి ధనదో యాతి నిధనమ్।
వితన్ద్రీ మాహేన్ద్రీ వితతిరపి సమ్మీలిత దృశా
మహా సంహారేఽస్మిన్ విహరతి సతి త్వత్పతిరసౌ॥ 26

తా. మహా ప్రళయము సంభవించినప్పుడు బ్రహ్మ, విష్ణువు కూడా అంతమును పొందెదరు. యముడు కూడా మృత్యువును పొందుచున్నాడు. ధనాధిపతి అయిన కుబేరుడు కూడా మరణము చెందుచున్నాడు. ఇంద్రునితో సహా దేవతా పరివారమంతయు కూడా అంతము చెందుచున్నది. అటువంటి మహా ప్రళయము నందు కూడా నీ పతి యగు సదాశివుడు తానొక్కడే స్వేచ్ఛగా విహరించుచున్నాడు.

జగతిని సృష్టించే ధాత, సంరక్షణంబుఁ జేయు హరి,
తెగుదలఁ గూర్చు రుద్రుండు, దిగనాడి యీ మూర్తి త్రయము
నొగి యీశ్వరుఁడు తిరోధాన మొనరించేఁ దన మేన్, ద్రుటిఁ గద
లఁగ నీ కనుబొమ లతిక మరల వారల ననుగ్రహించే
ను గద సదాశివుండు త్వదనుజ్ఞానువర్తిష్ణు వౌచే! 24

నీ మూడు గుణములతో జనించిన మువురు మూర్తులకు
నీ మెట్ట పూజే పూజే యగునే కద యో శివా! యనువు
గా! మోడ్పుకైల్ తొడవులుగఁ గల మౌళులై నీ పదములఁ
దా మోయు మణిపీఠి దరి సదా యుండు వారలౌ కతన 25

(మెట్ట=పాదము)

నలువ నిలుగు, మరించే హరి, నగజుఁ డుజ్జేగిలును, నైల
బిలుఁడు డీల్పడు, వేల్పుల దొర పెన్నిదురను బోవుఁ బరి జ
నుల తోడ! నో సతి! క్షయమును గొనక జగముల బ్రహ్మ
విలయమందునను నీదు పతి విహరించేచుండు నొకండ! 26

(నగుఁడు=సూర్యుడు)

శ్లో. జపోజల్పశ్శిల్పం సకలమపి ముద్రా విరచనా
గతిః ప్రాదక్షిణ్య క్రమణ మశనాద్యాహుతివిధిః ।
ప్రణామః సంవేశ స్సుఖ మఖిలమాత్మార్పణ దృశా
సపర్యా పర్యాయ స్తవ భవతు యన్మే విలసితమ్॥ 27

తా. నా నోటివాగుడు అంతయు నీకు జపముగాను, నేను చేయు హస్తవిన్యాసాది క్రియలు అన్నియు నీ ముద్రలుగాను, నా సంచారమే నీకు ప్రదక్షిణము గాను, నా శయన భంగిమ నీకు సాష్టాంగ ప్రణామము గాను, నేను గ్రహించు అన్న పానాదులు నీకు ఆహుతులు గాను, నా యొక్క సుఖ విలాసములు అన్నీ ఆత్మార్పణ బుద్ధితో నీకు చేయు పరిచర్యలు అగు గాక.

శ్లో. సుధామ ప్యాస్వాద్య ప్రతిభయ జరామృత్యు హరిణీం
విపద్యన్తే విశ్వే విధిశతమఖాద్యా దివిషదః।
కరాళం యత్ క్ష్వేళం కబలితవతః కాలకలనా
నశమ్భో స్తన్మూలం తవ జనని తాటఙ్కమహిమా ॥ 28

తా. తల్లీ! మిక్కిలి భయంకరమయిన ముసలితనమును మృత్యువును పోగొట్ట గల అమృతమును త్రాగిన బ్రహ్మ, ఇంద్రుడు మొదలగు దేవతలందరూ కూడా ప్రళయ కాలమున అంతము చెందుచున్నారు. కాని భయంకర మయిన కాల కూట విషమును సేవించిన నీ భర్త పరమ శివుడు మాత్రము క్షేమముగా ఉంటున్నాడు. దానికి కారణము నీ చెవులకు ఉన్న తాటంకముల మహిమే కదా!

అగుత నా కొఱగాని మాటలవి నీదు జప, మెల్ల చేష్ట
లగుత ముద్రలపట్లు, నడకలౌత భ్రమరులు, భోజనము
లగుత హవిస్సులు, నా శయనమె సాష్టాంగ, మేనందు
సుగములె నీ సేవలట్లు చూడఁగ స్వాత్మార్పణవిధి! 27

బెడిదంపు ముదిమి చావులను వెడలించే నట్టి యమృతముఁ
గుడిచియు బ్రహ్మేంద్రులును ఖగులు సర్వులు లయించే చెండ
నడలించు విషము మ్రింగియును వ్యాపత్తి నొందకుండెఁగ శి
వుఁడు! కతమది తల్లి! నీ చెవుల కమ్మల ఘనతయ యగు! 28

శ్లో. కిరీటం వైరిఞ్చం పరిహర పురః కైటభ భిదః
కఠోరే కోటీరే స్ఖలసి జహి జమ్భారి మకుటమ్ ।
ప్రణమ్రే ష్వేతేషు ప్రసభ ముపయాతస్య భవనం
భవ స్యాభ్యుత్థానే తవ పరిజనోక్తి ర్విజయతే ॥ **29**

తా. నీకు ముందర ఉన్న బ్రహ్మ యొక్క కిరీటమును తప్పుకొనుము. కైటభుడు అను రాక్షసుని చంపినట్టి విష్ణుమూర్తి యొక్క రత్నములు పొదుగబడి కఠినముగా ఉన్న కిరీటము తగిలి జారెదవేమో జాగ్రత్త. జంభుడు అను రాక్షసుని చంపిన ఇంద్రుని కిరీటమును తప్పుకొన దాటుము. బ్రహ్మ, విష్ణువు, ఇంద్రుడు మొదలగువారు నమస్కరించుచుండగా, నీ మందిరమునకు వచ్చుచున్న పరమశివుని స్వాగతించుట కొఱకు నీవు వడివడిగా వెళ్ళు సమయమున నీ పరిచారికలు ఈ విధముగా పలుకుచుండగా విరాజిలుదువు గదా!

శ్లో. స్వదేహోద్భూతాభిః ఘృణిభి రణిమాద్యాభి రభితో
నిషేవ్యే నిత్యే త్వామహమితి సదా భావయతి యః ।
కిమాశ్చర్యం తస్య త్రిణయన సమృద్ధిం తృణయతో
మహా సంవర్తాగ్ని ర్విరచయతి నీరాజన విధిమ్ ॥ **30**

తా. ఓ నిత్యా! నీ శరీరమునుండి వచ్చు కిరణములు, అణిమాది సిద్ధులు ఆవరింప బడినట్టి నిన్ను ఏ సాధకుడు ధ్యానించుచున్నాడో, ఈశ్వర సంపదను కూడా తృణప్రాయముగా చూచు ఆ సాధకునికి ప్రళయాగ్ని సైతము నీరాజనము పట్టుననుట ఆశ్చర్యకరము కాదు కదా!

ఎదురేగఁ బోవుచేుండఁ ద్వర నింటి కేతెంచిన పతికి
నెదురున్న బ్రహ్మ కిరీట మెడబాసి చేనుమ! కైటభుని
వధకుని కఱకు మకుటముపైఁ దొట్రుపడకుమ! జంభు
నెదిరి మౌళిని దాటుమంచేనెడు చేటికోక్తుల నీదు
పదములఁ బడుచేుండు వారి ప్రణిపత్తుల విరాజిలుదువె! 29

నీ నెమ్మెయిం బుట్టు విభ లణిమ మొదలగు వానిఁ జేుట్టు
నూనియున్న నిను తానెంచి యోనిత్య! సర్వదా కొల్చు
వానికి ముక్కంటి కలిమి పరక పాటియ! హారతెత్త
గా నబ్బురమగునే ప్రలయ కాలాగ్ని వాని కెవ్విధిని! 30

శ్లో. చతుష్షష్ట్యా తన్త్రైః సకల మతిసన్ధాయ భువనం
స్థిత స్తత్తత్సిద్ధి ప్రసవ పరతన్త్రైః పశుపతిః ।
పునస్త్వ న్నిర్బన్ధా దఖిల పురుషార్థైక ఘటనా
స్వతన్త్రం తే తన్త్రం క్షితితల మవాతీతర దిదమ్ ॥ 31

తా. పశువులగు ప్రాణులను రక్షించు శివుడు వేరు వేరు కోరికలను తీర్చగల అరువది నాలుగు తంత్ర విద్యలను సాధకులకు అనుగ్రహించి ఇచ్చి మిన్న కున్నాడు. నీవు పట్టుబట్టగా అన్ని పురుషార్థములను తానొక్కటే ప్రసాదించ గల స్వతంత్రమయిన నీ యొక్క తంత్రమును శివుడు ఈ భూమినున్న సాధకులకు తెలిపెను!

శ్లో. శివ శ్శక్తిః కామః క్షితిరథ రవి శ్శీతకిరణః
స్మరోహంస శ్శక్రః తదనుచ పరామార హరయః।
అమీ హృల్లేఖాభిః తిసృభి రవసానేషు ఘటితా
భజన్తే వర్ణాస్తే తవ జనని నామావయవతామ్॥ 32

తా. అమ్మా! శివుడు, శక్తి, కాముడు, భూమి (సంబంధించిన బీజాక్షరములను) ప్రథమ ఖండముగాను, రవి, చంద్రుడు, మారుడు, హంస, ఇంద్రుడు (సంబంధించిన బీజాక్షరములను) ద్వితీయ ఖండముగాను తదుపరి పరాశక్తి, మన్మథుడు, విష్ణువు (సంబంధించిన బీజాక్షరములను) తృతీయ ఖండముగాను కూర్చి ప్రతి ఖండము చివర హ్రీం కారమును చేర్చినచో అవి నీ యొక్క పదునైదు మంత్రాక్షరములుగా అగుచున్నవి!

ఏమఱించె జగతిఁ బశుల యేలిక యాయా కొఱలనె
దా మీఁగల యరవై నాల్గు తంత్రమ్ములను జెప్పి! నీదు
బోము సకల పురుషార్థములఁ దాన యీఁగల దాని
నామతింపం జేసె మరల యవని యీ నీతంత్ర మెంచి! 31

శివ శక్తి కామక్షితులను జేర్చి క్రమమునఁ బిమ్మటను
రవి తుహినకిరణ సుమశర మిహిరేంద్రులఁ బేర్చి వరుసఁ
జివరి పంక్తినిఁ బరా మార శ్రీపతులం గూర్చి మూటి
చివర హృల్లేఖ్యము లూన్పఁ జెలఁగును నా యక్షరమ్ము
లవుచే నవయవముల్ జనని! యనువుగ నీ నామమునకు! 32(1)

తిగకంటి సత్తి యాప్రక్కఁ దియ్యవిల్కాఁడు నేల వరు
సగఁ బిమ్మట వెలుఁగుఱేఁడు జాబిల్లి వలదొర వేవె
లుఁగు వేల్పుల దొరలనున్ వరుస నూన్చి పర మరు లచ్చి
మగనిఁ బేర్చి తిగ వరుసల మలియంచుల నెడఁద వ్రాయి
నిగుడించే నక్కరములవి నీపేరుఁ బాళ్ళగు నమ్మ! 32(2)
(అచ్చతెనుఁగులో)

శ్లో. స్మరం యోనిం లక్ష్మీం త్రితయ మిదమాదౌ తవ మనో
ర్నిధాయైకే నిత్యే నిరవధి మహాభోగరసికాః।
భజన్తి త్వాం చిన్తామణి గుణ నిబద్ధాక్ష వలయాః
శివాగ్నౌ జుహ్వన్తః సురభి ఘృతధారాహుతి శతైః॥ 33

తా. ఓ నిత్యా! నీ మంత్రమునకు మొదట కామరాజ, భువనేశ్వరి, లక్ష్మీ బీజములను చేర్చి అంతులేని నిత్య సుఖానుభవమును పొందిన కొందఱు చింతామణుల జపమాలికలను ధరించి శివాగ్ని యందు (త్రికోణ నిలయమగు బైందవ స్థానమునందు నిన్ను సంభావించి స్వాధిష్ఠానాగ్నిని చేర్చి) కామధేనువు నేతి యొక్క శతధారలను ఆహుతులుగా సమర్పించి సేవించుచున్నారు!

శ్లో. శరీరం త్వం శమ్భోః శశి మిహిర వక్షోరుహ యుగం
తవాత్మానం మన్యే భగవతి నవాత్మాన మనఘమ్।
అతః శేషః శేషీత్యయ ముభయ సాధారణతయా
స్థితః సమ్బన్ధో వాం సమరస పరానన్ద పరయోః॥ 34

తా. (ఆనంద భైరవుడగు) శివునకు నీవు సూర్యచంద్రులు రెండు స్తనములుగా గల శరీరము అగుచున్నావు. అమ్మా నీ స్వరూపమును ఆనందభైరవాకృతిగా నేను తలచుచున్నాను. అందుచే ఇరువురకూ ఏకత్వము ఉండుట వలన అతడు శేషము నీవు శేషి, నీవు శేషము అతడు శేషి అను భావ సంబంధము ఏర్పడి ఉన్నది. సఖ్యతతో కూడిన ఆనందభైరవ, ఆనందభైరవి రూపములు గలవారు అయిన మీ ఇరువురకూ సమానత్వము ఉన్నది.

ఓ నిత్య! నీదు మంత్రాది నూన్చి మరు, మరునిలు, హరి
రాణి, నమిత మహాభోగ రసికులు కొందఱు వేల్పు
మానికపు సరులఁ గొని యమర ధేను ఘృతధారల నిను
ధ్యానించి కొల్తు వేల్చుచే శివాగ్ని జిహ్వ శతాహుతుల! 33

చేనుదోయి రవిచంద్రులైన సతి! శంభుని తనువు నీవ!
అనఘ నవాత్ముని నీదు నాత్మగా నెంతు భగవతి!
చేను శేషశేషి భావమ్ము సమరస బంధ మిర్వురను
ననువుఁ బరానంద రూపమలరు సరి సమానముగను! 34

శ్లో. మనస్త్వం వ్యోమత్వం మరుదసి మరుత్సారథి రసి
త్వమాపస్త్వం భూమి స్త్వయి పరిణతాయాం న హి పరమ్।
త్వమేవ స్వాత్మానం పరిణమయితుం విశ్వవపుషా
చిదానన్దాకారం శివ యువతి భావేన బిభృషే॥ **35**

తా. శివసతీ! ఆజ్ఞా చక్రమందు గల మనస్తత్త్వమును, విశుద్ధి చక్రమందున్న ఆకాశతత్త్వము, అనాహత చక్రమందున్న వాయు తత్త్వము నీవే. స్వాధిష్ఠాన చక్ర ముందున్న అగ్నితత్త్వము, మణిపూరక చక్రమందు జలతత్త్వము, మూలాధార చక్రమునందున్న పృథ్వీ తత్త్వము కూడా నీవే. నీకన్నా వేరైనది ఏదియూ లేదు. నీవే నీ స్వరూపమునే ఈ జగత్తు యొక్క రూపముగా పరిణమింప జేయుటకు చిదానందాకారమయిన రూపము ధరించుచున్నావు!

శ్లో. తవాజ్ఞా చక్రస్థం తపన శశికోటి ద్యుతిధరం
పరం శమ్భుం వన్దే పరిమిళిత పార్శ్వం పరచితా।
యమారాధ్య న్భక్త్యా రవి శశి శుచీనా మవిషయే
నిరాలోకే ఉలోకే నివసతి హి భాలోక భువనే॥ **36**

తా. కోట్లాది సూర్య చంద్రుల కాంతిని ధరించి పరయను జ్ఞానముచే ఆవరింప బడిన రెండు పార్శ్వములు కలవాడునూ పరుడు అను పేరు గల నీ ఆజ్ఞా చక్రమునందున్న శివునికి నమస్కరింతును. ఆ శంభుని ప్రీతితో పూజించు సాధకుడు సూర్యచంద్రాగ్నుల వెలుగుతో సంబధం లేని బాహ్యదృష్టికి కానరాని ఏకాంతమయిన (సహస్రదళ కమలమునందు) తేజోమయ రహస్య ప్రదేశమున నివసించుచున్నాడు!

శివనారి! మనసీవ! రోదసియు నీవ! పవనము నీవ!
పవన చోదితుఁడును నీవ! వారి నీవ! వసుధ నీవ!
అవుచేండ నన్ని నీవ పెఱ యది లేదు! నీవయ తాల్చె
దవు చిదానందాకృతిని స్వతః పరిణతియ విశ్వముగ 35

పర యను చిచ్ఛక్తినిఁ దన పార్శ్వమందుఁ గలసి యున్న
పరుఁ, గోటి చంద్ర సూర్య రుచి వహుఁ, ద్వదాజ్ఞాచక్రమందు
దొరయు శంభు నమింతు! భక్తి తోడఁ దెలంచు వాఁడాత
ని, రవిచంద్రాగ్నులు లేని నిర్ద్రుష్ట నిర్జన కాంతి
భరిత భువనమందునన్ నివాసమును బడసి యుండు! 36

శ్లో. విశుద్ధౌతే శుద్ధ స్ఫటిక విశదం వ్యోమజనకం
శివం సేవే దేవీ మపి శివసమాన వ్యవసితామ్।
యయోః కాన్త్యా యాన్త్యాః శశికిరణ సారూప్యసరణే
ర్విధూతాన్తర్ధ్వాన్తా విలసతి చకోరీవ జగతీ॥ 37

తా. నీ విశుద్ధి చక్రమున ఉన్న స్ఫటిక మణి వలె నిర్మలుడును, ఆకాశతత్త్వము ఉత్పాదకమునకు కారణమయిన శివతత్త్వమును, శివునితో సమానమయిన దేవియగు నిన్నును నేను పూజింతును. అట్టి శివా శివులైన మీ నుండి వెలువడుచున్న చంద్ర కిరణములతో సాటి కాగల కాంతుల చేత, అజ్ఞానము నశించి, జగత్తు చకోరపక్షి వలె ప్రకాశించును!

శ్లో. సమున్మీల త్సంవిత్కమల మకరన్దైక రసికం
భజే హంసద్వన్ద్వం కిమపి మహతాం మానసచరమ్।
యదాలాపా దష్టాదశ గుణిత విద్యాపరిణతిః
యదాదత్తే దోషాద్గుణ మఖిల మద్భ్యః పయ ఇవ ॥ 38

తా. వికసించిన జ్ఞాన కమలము నందున్న పూల తేనె యందే ఆసక్తి కలదియు, యోగి పుంగవుల మనస్సు అను మానస సరోవరమున సంచరించునదియు, తమ కూతలే అష్టాదశ విద్యలుగ పరిణమింప జేసినదియు, నీళ్ళ నుండి పాలవలె దోషములనుండి సద్గుణములను వేరు చేయునదియును, ఇట్టి దట్టిదని నిర్వచించుటకు వీలు కానిది అగు రాజ హంస మిథునమును (అనాహత చక్రమున నున్న శివా శివుల జంటను) నేను పూజింతును.

శ్లో. తవ స్వాధిష్ఠానే హుతవహ మధిష్ఠాయ నిరతం
తమీడే సంవర్తం జనని మహతీం తాం చ సమయామ్।
యదాలోకే లోకాన్ దహతి మహసి క్రోధకలితే
దయార్ద్రాయా దృష్టిః శిశిరముపచారం రచయతి॥ 39

తా. జననీ! నీ స్వాధిష్ఠాన చక్రమందున్న అగ్ని తత్త్వమును అధిష్ఠించి నిత్యమూ ప్రకాశించు అగ్ని రూపమయిన పరమ శివుని ఎల్లప్పుడూ ప్రార్థించెదను. ఈశ్వరునితో పాటు జననీ! మహిత సమయ కళను నిన్ను కూడా ప్రార్థించెదను. తేజోరూప మయిన ఆ అగ్ని జగములను దహించుచుండగా చల్లనయిన నీ దయార్ద్ర దృష్టి ఉపశమనమును కలిగించు చున్నది కదా!

నీదు విశుద్ధ చక్రమున నిర్మల స్ఫటిక సంకాశు
నేఁ దెల్తుఁ జేదలు చెయువరిని శివునిన్, శివునకు నేటుఁ
దా దీటగు శివనున్! వెలుఁగుఁ ద్వద్వినిర్గత శశి ప్రభల
మాదిరి దౌ రెద యిరులు మాప, జగతి చకోరి వలె! 37
(నేటు=నిశ్చయము. దౌరు=కాంతి. ఇరులు=చీఁకటి)

వికసించే నెఱుకువ తమ్మి విరితేనియను దదేకముఁ బ
స కుడుచే యోగీంద్ర మానసచర హంస యుగముఁ దమ ప
లుకులు విద్యాష్టాదశముగ రూపొందు దాని, పాల్నీరు
ల కయివడి గుణదోషమ్ములన్ విర్చి కొను దానిఁ గొల్తు! 38

అనల తత్త్వమ్ము నూని యనయమును స్వాధిష్ఠాన చక్ర
మున నుండు సంవర్తు స్తోత్రముఁ బొనర్తు! మహిత సమయ జ
నని నిన్నునున్! జగతి దహనము సేయ క్రోధాగ్ని దృష్టి
ని నతఁ డుడుకువ నొసంగు నీ చేల్లని కరుణార్ద్రేక్ష! 39
(ఉడుకువ=ఉపశమనము)

శ్లో. తటిత్వన్తం శక్త్యా తిమిర పరిపన్థి స్ఫురణయా
స్ఫుర న్నానా రత్నాభరణ పరిణ ద్ధేన్ద్రధనుషమ్।
తవ శ్యామం మేఘం కమపి మణిపూరైక శరణమ్
నిషేవే వర్షన్తం హర మిహిర తప్తం త్రిభువనమ్॥ 40

తా. నీ యొక్క మణిపూర చక్రము ముఖ్యమయిన నివాసముగా కలిగి, అందలి చీకటికి శత్రువై ప్రకాశించు మెఱపు వంటి శక్తిని, వివిధ రత్నముల భూషలచే అలంకరింపబడిన ఇంద్ర ధనుస్సు కల, ఈశ్వరుడను సూర్యునిచే కాల్చబడిన మూడు లోకములను తన వర్ష ధారలచేత తడుపునట్టి అనిర్వాచ్యమైన నల్లని మేఘమును పూజింతును!

శ్లో. తవాధారే మూలే సహ సమయయా లాస్యపరయా
నవాత్మానం మన్యే నవరస మహాతాణ్డవ నటమ్ ।
ఉభాభ్యా మేతాభ్యా ముదయ విధి ముద్దిశ్య దయయా
సనాథాభ్యాం జజ్ఞే జనక జననీమ జ్జగదిదమ్ ॥ 41

తా. అమ్మా! నీ యొక్క మూలాధార చక్రమునందు లాస్య నృత్యాసక్తురాలైన సమయ కళ అను శక్తితో కూడి నవరస తాండవ నృత్యము చేయువానిని నవాత్మునిగా (ఆనంద భైరవునిగా) తలచెదను. దగ్ధమయిన ఈ జగత్తును కరుణతో మరల ఉత్పత్తి చేయు ఉద్దేశ్యముతో కలసిన ఈ ఇరువురి చేత (ఆనందభైరవి ఆనంద భైరవులచే) ఈ జగత్తు తల్లిదండ్రులు కలదిగా నయినదని గ్రహించితిని!

శ్లో. గతై ర్మాణిక్యత్వం గగన మణిభిః సాన్ద్రఘటితమ్
కిరీటం తే హైమం హిమగిరిసుతే కీర్తయతి యః ।
స నీడే యచ్ఛాయాచ్ఛురణ శబలం చన్ద్రశకలమ్
ధనుః శౌనాసీరం కిమితి న నిబధ్నాతి ధిషణామ్ ॥ 42

తా. హిమవత్పర్వత రాజ పుత్రికా! ద్వాదశమణులు దట్టముగా పొదుగబడిన నీ బంగారు కిరీటమును ఏ సాధకుడు కీర్తించుచున్నాడో అతడు కిరీటము యొక్క కుదుళ్ళ యందు బిగింపబడిన రత్నముల యొక్క కాంతులతో చిత్ర విచిత్రముగా మెరయుచున్న కిరీట మందున్న చంద్ర రేఖను చూచి ఇంద్రధనుస్సు అని ఎలా తలచకుండా ఉండగలడు?

మణిపూరము గృహమ్మై తత్తమశ్శత్రువై విభాసిల్లు
ఘన తటిచ్ఛక్తి నానా ప్రకారపు మణిభూషల మిన
మినలాడు హరివింటిని హరమిహిర తప్తత్రిలోకికిఁ బ
యినిఁ బ్రవర్షించే నల్లని మొయిలు నొకానొక్కండు గొల్తు! 40

తెలియు దేను నవాత్మునిగఁ ద్వదీయ మూలాధార మందుఁ
గలసి లాస్యప్రియ సమయ కళతో నవరస తాండవము
సలుపు వానిని! లోకసృష్టి సంకల్పమునఁ గృపఁ బూని
కలియు నిర్వుర నెటిఁగితి జగతిఁ దలిదండ్రుల్ గలదిగ! 41

ద్వాదశ దినమణుల్ హిమజ! దట్టముగాఁ దాపఁబడిన
నీదు కాంచన కిరీటమ్ము నెటి నుతించెడి వాఁడు దానఁ
బాదు కొల్పఁబడిన మణి ప్రభాకల్పిత విచిత్ర వర్ణ
సాధిత బాలేందు నింద్రచాపమం చూహింపకున్నె! 42

శ్లో. ధునోతు ధ్వాన్తం న స్తులిత దలితేన్దీవరవనమ్
ఘనస్నిగ్ధశ్లక్ష్ణం చికుర నికురుమ్బం తవ శివే।
యదీయం సౌరభ్యం సహజ ముపలబ్ధుం సుమనసో
వసన్త్యస్మిన్మన్యే బ(వ)లమథన వాటీ విటపినామ్ ॥ 43

తా. అమ్మా శివా! అప్పుడే వికసించిన నల్లకలువల సమూహము వలెను, నల్లని మేఘముల వలె దట్టముగా ఉండి సుకుమారమయి ఉన్న నీ కేశముల సమూహము మా అజ్ఞానము అనబడు చీకటిని పారద్రోలును గాక. ఆ తలవెంట్రుకల నుండి వెలువడు స్వతస్సిద్ధమైన సువాసనలను తాము పొందుటకు (బలుడు అను రాక్షసుని చంపిన) ఇంద్రుని నందనోద్యాన కల్పవృక్షముల యొక్క పూలు నీ కేశములను ఆశ్రయించునని తలంచెదను.

శ్లో. తనోతు క్షేమం నస్తవ వదన సౌన్దర్యలహరీ
పరీవాహ స్రోత స్సరణిరివ సీమన్త సరణిః।
వహన్తీ సిన్దూరం ప్రబల కబరీ భార తిమిర
ద్విషాం బృన్దైర్బన్దీ కృతమివ నవీనార్క కిరణమ్॥ 44

తా. నీ యొక్క ముఖ సౌందర్యము అనబడే ప్రవాహము పారెడు దారి వలె నీ పాపట ఉన్నది. దాని మధ్య, నీ కేశములనే ప్రబలమైన కటిక చీకటుల శత్రు సమూహముల మధ్య బందీ ఐన ఉదయ సూర్యుని కిరణముల వలె తోచుచు వెలుగొందుచున్న ఎఱ్ఱని సిందూరము మాకు యోగ క్షేమములు కలిగించును గాక!

శ్లో. అరాలైః స్వాభావ్యా దలి కలభస శ్రీభి రలకైః
పరీతం తే వక్త్రం పరిహసతి పఙ్కేరుహ రుచిమ్ ।
దరస్మేరే యస్మిన్ దశన రుచికిఞ్జల్క రుచిరే
సుగన్ధౌ మాద్యన్తి స్మరదహన చక్షుర్మధు లిహః॥ 45

తా. సహజమైన వంకర స్వభావము కలిగి, నల్ల తుమ్మెదల ఛాయ వంటి కాంతి కలిగిన ముంగురులచే చుట్టుకొనబడిన నీ వదనము తామరపూవు సౌందర్యమును హేళన చేయుచున్నది. చిరునవ్వులతో వెలుగు నీ పంటి కాంతులనే కేసరములు కల్గి సువాసన వెలయు ఆ నీ ముఖముపై మన్మథుని సంహరించిన శివుని నేత్రములు అను తుమ్మెదలు మోహపడుచున్నవి!

విరినల్లతొవ తెవ పోని విస్ఫురత్త్వత్సాంద్రమృదు చి
కుర నికరము మా యిరుల నెగుచేత శివా! యెంతుఁ గల్ప
విరు లింద్రనందనోద్యాన వికసితమ్ములు చేరు నీదు
కురులఁ దన్నైజ గంధమును గొని పూనఁగాఁ దమ యందు! 43
(విరి=వికసించిన తొవ= కలువ తెవ=సమూహము. పోని=పోలు)

భవదాస్య సౌందర్య లహరి పాఱు పరీవాహ మార్గ
ము వలె నొప్పు త్వదీయ కచ సమూహ ప్రబల తిమిర రిపు
నివహ బంధితమైన క్రొత్త నెలజోడు వెలుఁగును బోలు
తొవరు కుంకుమ పాపట దయతో మాకొసఁగుత సేమంబు! 44
(నెలజోడు=సూర్యుడు తొవరు=ఎఱ్ఱని)

కొదమ తేఁటులవంటి సహజ కుటిలాలకము లాడు నీదు
వదనము గేలించేఁ దాను పద్మసౌందర్యము! మన్మ
థ దహను దృఙ్మధుపములు తావక దరహాస రదన
మృదుకాంతి కింజల్కయుత పరిమళాస్యమున వ్రాలి చొక్క! 45

శ్లో. లలాటం లావణ్య ద్యుతి విమలమాభాతి తవ యత్
ద్వితీయం తన్మన్యే మకుట ఘటితం చన్ద్రశకలమ్।
విపర్యాసన్యాసా దుభయ మపి సమ్భూయ చ మిథః
సుధాలేప స్యూతిః పరిణమతి రాకా హిమకరః॥ **46**

తా. నిర్మలమయిన నీ లావణ్య లలాట భాగమును నీ కిరీటమందున్న చంద్రుని యొక్క కనపడని రెండవ ఖండముగా నే భావింతును. నీ కిరీటమునందు ఉన్న చంద్రుని భాగమును, నీ లలాటమనే చంద్ర భాగమునూ రెండిటినీ కొసలంట అమృతపు పూతచే కలిపినచో పౌర్ణమి నాటి చంద్రునిగా ఏర్పడును!

శ్లో. భ్రువౌ భుగ్నే కిఞ్చి ద్భువన భయ భఙ్గ వ్యసనిని
త్వదీయే నేత్రాభ్యాం మధుకర రుచిభ్యాం ధృతగుణమ్।
ధనుర్మన్యే సవ్యేతరకర గృహీతం రతిపతేః
ప్రకోష్ఠే ముష్టౌచ స్థగయతి నిగూఢాన్తర ముమే॥ **47**

తా. భువన భయములను పోగొట్టుట వ్యసనముగా కల్గిన ఓ ఉమా! కొంచెముగా వంగిన నీ కనుబొమ్మలు, తుమ్మెదల కాంతులతో విలసిల్లు నీ కన్నుల బారు అను అల్లెత్రాటిని కట్టి రతీదేవి భర్త అయిన మన్మథుడు తన కుడిచేతితో పట్టు కొనగా, ముంజేయి పిడికిలులతో మధ్య భాగమును (నారి మధ్యభాగము, వింటి మధ్య భాగములు) కప్పబడినట్టి విల్లుని తలపించుచున్నవి.

శ్లో. అహస్సూతే సవ్యం తవ నయన మర్కాత్మకతయా
త్రియామాం వామం తే సృజతి రజనీ నాయకతయా।
తృతీయా తే దృష్టి ర్దరదలిత హేమామ్బుజ రుచిః
సమాధత్తే సన్ధ్యాం దివస నిశయో రన్తర చరీమ్॥ **48**

తా. నీ యొక్క కుడి కన్ను సూర్య స్వరూపము కలది అగుట చేత పగలును, ఎడమ కన్ను చంద్రుని స్వరూపమగుట చేత రాత్రిని కలిగించుచున్నవి. కొంచెముగా వికసించిన బంగారు కమలము వంటి నీ మూడవ కన్ను ఉదయ సాయం సంధ్యలను కలుగ జేయు చున్నది!

లావణ్య కాంతిమత్సదమల లలాటము ద్వదీయ మెంతుఁ
దావక మకుటస్థ చంద్రు తక్కిన సగము భాగముగఁ
గావించే రెంటి నేకముగఁ గలిపి వాటి కొనల నమృత
స్రావమను జిగురుఁ బులిమి ప్రకటమౌ నిండు జాబిలిగ! 46

భువన భయాపహృతిచణ! ముఱి వంగినట్టి నీదు కను
గవ బొమలఁ దలంతుఁ, దేంట్ల కాంతుల దీపించెడుఁ గను
దువ నారిగ మరుఁడూనఁ దనదు వలకైన్, ముంజే పిడికిళు
ల వలన నరినడ్మ కౌను లాన రాని ధనువుగ నుమ! 47
(ముఱి=కొంచెము)

కుడి కన్ను సూర్యాత్మకమ్మగుటఁ బగటినిఁ జేయు! నీదు
నెడమ కన్నిందాత్మకమ్మయి నిశినిఁ గల్గింప నయ్యె!
వెడ వికసించిన పైడి బిసరుహ మట్లున్న కన్ను
నడిమిది రేయిఁబవళ్ళ నడుమ సంజెల నేర్పరించు! 48

శ్లో. విశాలా కల్యాణీ స్ఫుట రుచి రయోధ్యా కువలయైః
కృపాధారా ధారా కిమపి మధురా భోగవతికా।
అవన్తీ దృష్టిస్తే బహునగర విస్తార విజయా
ధ్రువం తత్తన్నామ వ్యవహరణ యోగ్యా విజయతే॥ 49

తా. నీ చూపుల శ్రేష్ఠగుణముల కనువుగా, విశాలమయి విశాల, మంగళకరమై కళ్యాణి, చక్కని కాంతి కలిగి నల్లకలువలతో పోల్చుటకు వీలుకానిదయి (జయింపరాని) అయోధ్య, కరుణారస ధారలకు అనువై ధారా, అతి మధురమై మధుర, విస్తారమై భోగవతి, రక్షించు అవంతి, అనేక నగరములతో కూడిన విజయ నగరములై ఆయా పట్టణములు ప్రవర్ధిల్లుచున్నవి!

శ్లో. కవీనాం సన్దర్భ స్తబక మకరన్దైక రసికమ్
కటాక్ష వ్యాక్షేప భ్రమర కలభౌ కర్ణయుగలమ్।
అముఞ్చన్తౌ దృష్ట్వా తవ నవరసాస్వాద తరళా
వసూయా సంసర్గా దళికనయనం కిఞ్చి దరుణమ్॥ 50

తా. కవీంద్రుల రచనలు అను పూగుత్తులందు గల తేనెను ఆస్వాదించుటందు ఇష్టము కలిగి, చెవుల వరకు వ్యాపించి, నవ రసాస్వాదమునందు విడువలేని ఆసక్తి కలిగి ఉన్న నీ నేత్రములు అను గండు తుమ్మెదల జంటను చూచి, నీ ఫాల నేత్రము అసూయతో కొంచెము ఎఱ్ఱబడినది!

శ్లో. శివే శృఙ్గారార్ద్రా తదితరజనే కుత్సనపరా
సరోషా గఙ్గాయాం గిరిశ నయనే(చరితే) విస్మయవతీ।
హరాహిభ్యో భీతా సరసిరుహ సౌభాగ్యజయినీ
సఖీషు స్మేరా తే మయి జనని దృష్టిః సకరుణా॥ 51

తా. అమ్మా! నీ చూపు పరమ శివుని యందు శృంగార రసము కలదిగా నుండెను. ఇతరుల యందు ఏవగింపు కలదియు, (సవతి అయిన) గంగా దేవి యందు రోషముతో కూడి ఉన్నది. శివుని ఫాల నేత్రమున (చరితమున) ఆశ్చర్యము కలదియు, ఆయన ఆభరణములు అయిన పాముల యందు భీతి కలదియు, కలువల సౌందర్యమును జయించినది. చెలికత్తెల యందు చిరునవ్వు కలిగి ఉన్నది. నా యందు కరుణ రసము కలిగి ఉన్నది .

నీ కనుకలి వాటిపైని నిగుడఁ బొసఁగిన వా పేళ్ళు
నీ కన్గొనములకుఁ దగిన నెఱి విశాల, యవంతి, విజయ,
యా కువలయ జేత్రయోధ్య, యట్లె మధుర, భోగవతిక,
యా కృపాధార కాధారమౌ ధార, కల్యాణి పురుల
ప్రాకటమౌచే వ్యవహృతి రాజిలె నమ్మ ధ్రువముగ! 49

కవుల కబ్బమ్ముల గుచ్ఛకముల జాల్వారు పూఁ దేనెఁ
జెవిగొనఁ దవులు నీదు చెవి జంటను గ్రేఁజూపు తేంట్లు
నవరసాస్వదన వ్యసనమునను నంటకాఁగు చేంటఁ గని
తివకన్ను నీ గోధి నీసు తెర్లఁ గొంచె మ్మెఱ్ఱఁబారె! 50
(గోధి=నుదురు)

శృంగార సార్ద్రమౌ చూడ్కి శివునిపై నీది, తదితర
సంగతిఁ గుత్సా భరితము, శర్వ నేత్రముల (చేష్టలను) విస్మితము,
గంగను రోషసంయుతము, కఱకంఠ సర్ప భీతమ్ము,
సంగాతిఁ జిర్నవ్వు, వనజ సౌభాగ్య జయిని, కృపాను
షంగమై నాయెడ జనని సతతము వర్తిల్లుచేండు! 51

శ్లో. గతే కర్ణాభ్యర్ణం గరుత ఇవ పక్ష్మాణి దధతీ
పురాం భేత్తుశ్చిత్త ప్రశమరస విద్రావణ ఫలే ।
ఇమే నేత్రే గోత్రాధరపతి కులోత్తంస కలికే
తవాకర్ణాకృష్ట స్మర శరవిలాసం కలయతః॥ **52**

తా. పర్వత రాజు అయిన హిమవంతుని వంశమునకు మకుటాయమైన తల్లీ! నీ కనులు, చెవులవరకు వ్యాపించి ఉండి, ఆ కను రెప్పల వెంట్రుకలు బాణములకు రెండు వైపులా కట్టబడు ఈకల వలె ఉండి, పరమ శివుని వైరాగ్య స్థితిని ఛిద్రముచేయుటకై చెవుల వరకు లాగబడి ప్రయోగసిద్ధమైన మన్మథ బాణముల యొక్క సౌందర్యమును కలిగియున్నవి!

శ్లో. విభక్త త్రైవర్ణ్యం వ్యతికరిత లీలాఞ్జనతయా
విభాతి త్వన్నేత్ర త్రితయమిద మీశానదయితే।
పునః స్రష్టుం దేవాన్ ద్రుహిణ హరిరుద్రా నుపరతాన్
రజస్సత్త్వం భిభ్రత్తమ ఇతి గుణానాం త్రయమివ॥ **53**

తా. ఓ ఈశ్వరుని ప్రియురాలా! నీ మూడు నేత్రములు సౌందర్యము కొఱకై తీర్చి దిద్దబడిన కాటుకతో ఎఱుపు, తెలుపు, నలుపు అను మూడు విభిన్నమైన రంగులు గలవై నీ యందు లీనమైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులను మరల ఈ బ్రహ్మాండముల సృష్టికొఱకు పుట్టించుటకై మూలమైన రజస్సత్త్వ తమో గుణములను పూనినట్లుగా ప్రకాశించుచున్నవి.

శ్లో. పవిత్రీ కర్తుం నః పశుపతి పరాధీన హృదయే
దయా మిత్రైర్నేత్రై రరుణ ధవళ శ్యామ రుచిభిః।
న దశ్శోణో గఙ్గా తపన తనయేతి ధ్రువమయం
త్రయాణాం తీర్థానా ముపనయసి సమ్భేద మనఘమ్॥ **54**

తా. పశుపతి యందే మనసును నిల్పిన దేవీ! మమ్ములను పునీతులుగా చేయుటకు కరుణాయుత నేత్రముల ఎఱుపు తెలుపు నలుపు అను వర్ణములు కలిగిన శోణ (ఎఱ్ఱని) భద్ర, తెల్లని గంగానది, నల్లని యమునా నది అను మూడు నదుల పుణ్య సంగమమును మా సమీపమునకు తెచ్చుచున్నావు. ఇది నిజము!

కుధరాధిపతి కులోత్తంస కోరక! చెవులంట సాగి
ఛదముల వలె పక్ష్మములు పొసఁగు నీదు కనులఁ ద్రిపురము
లఁ దునిచిన నివృత్త హృదిఁ గలఁచేఁ జెవివర కరి లాగి
వదలనున్న మరు నమ్ముల రువారము దోఁచెడు మదిని! 52
(కోరకము=పువు మొగ్గ. రువారము=విలాసము)

శివ ప్రణయిని! నీ కనుతివ సింగార మొలుకఁ గాటుక న
లవరింప విడివిడి మూడు రంగులు గల్గి నీలోన
న విలీనులవు చతురానన శివవిష్ణులను మరల ప్ర
సవ మొనర్ప రజస్తమములు సత్త్వ గుణమ్ముల మూటి
నవధరించి సముజ్జ్వలించేఁగా! యెఱుపు న్నల్పుఁ దెలుపు! 53

పశుపతి వశచిత్త! త్వత్కృపాయుతారుణ సిత శ్యామ
దృశివయి శోణ నదమ్ము దేవసరిత్తు గంగక ర
వి సుత యమున మూడవుం బవిత్ర తీర్థముల సంగము మ
ము శుచులఁ జేయ సమీపమునకుఁ దెచ్చితివి ధ్రువముగ! 54

శ్లో. నిమేషోన్మేషాభ్యాం ప్రళయ ముదయం యాతి జగతీ
తవేత్యాహుః సన్తో ధరణిధరరాజన్య తనయే।
త్వదున్మేషా జ్ఞాతం జగదిద మశేషం ప్రళయతః
పరిత్రాతుం శఙ్కే పరిహృత నిమేషా స్తవదృశః॥ **55**

తా. ఓ పర్వత రాజ పుత్రికా! ఈ జగత్తునకు నీ కను రెప్పలు మూయుటవలన నాశనమును, తెరచుటవలన ఉద్భవమును జరుగునని పెద్దలు చెప్పుదురు. ఆ కారణము వలననే, నీ కనురెప్పలు తెరచినప్పుడు ఉద్భవించిన ఈ జగత్తును కాపాడుటకయి నీ కనులు నిర్నిమేషములయి (మూసికొనకుండ) ఉన్నవని తలచెదను.

శ్లో. తవాపర్ణే కర్ణే జపనయన పైశున్య చకితాః
నిలీయన్తే తోయే నియత మనిమేషా శ్శఫరికాః।
ఇయఞ్చ శ్రీర్బద్ధ చ్ఛదపుట కవాటం కువలయమ్
జహాతి ప్రత్యూషే నిశిచ విఘటయ్య ప్రవిశతి ॥ **56**

తా. ఓ అపర్ణా! చెవులను తాకుచున్న నీ ఱెప్పపాటు లేని కనులు ఆ చెవులకు తమ పై కొండెములు చెప్పునేమోయని (అమ్మ కళ్ళతో ఱెప్పపాటు లేని తమకు పోలిక ఉన్న) చేపలు భయపడి నీటిలోకి దూరి దాక్కున్నాయి. నీ కనులలో నున్న కాంతియైన సౌభాగ్య లక్ష్మి ఉదయమే ముడుచుకొంటున్న కలువ పూలను విడిచి ఱెప్పపాటు లేని నీ కనులలో ప్రవేశించి, రాత్రి కాగానే మరలా ఆ పూవుల రేకులు తెరుచుకోగానే వానిలో ప్రవేశించుచున్నది.

నీ ఱెప్పలార్పఁ బ్రలయము నీ ఱెప్పలెత్త సృష్టి యని
ధారణీధరరాజవరసుతా! సంతులు జగతికంద్రు!
నీ ఱెప్పలెత్తఁగా యీ జనించిన జగతిన్ లయము ని
వారించి కాచేఁగన్ ఱెప్పవాల్పె లేకుంటి వంచెంతు! 55

చెవినంటు నీ కనులఁ గని చేఁపలు కొండెతనపు వె
ఱ వడి ఱెప్పలపాటు విడి జలముల దూరె నపర్ణ! విడ్చుఁ
దొవల రేకులు ముకుళింపఁ దొలిసంజె లక్ష్మి నీ కనులఁ
బవలుండ! నిశినిఁ జేరుఁ గలువలఁ దిర్గి రేకులు విరియ! 56

శ్లో. దృశా ద్రాఘీయస్యా దరదళిత నీలోత్పల రుచా
దవీయాసం దీనం స్నపయ కృపయా మా మపి శివే।
అనే నాయం ధన్యో భవతి న చ తే హానిరియతా
వనే వా హర్మ్యేవా సమకరనిపాతో హిమకరః ॥ 57

తా. శివుని పత్ని యగు ఓ పార్వతీ దేవీ! శివా! దీర్ఘమైన వికసించిన నల్ల కలువల కాంతి గల నీ క్రీగంటి చూపులోని దయా రసముతో అతి దూరముగా ఉన్న నన్ను కొంచెము తడుపుము. అట్లు చేయుట వలన నేను ధన్యుడను అగుదును. ఈ మాత్రము నీవు చేయుటవలన నీకు ఎటువంటి నష్టమూ లేదు. చంద్రుడు అడవి యందయిననూ భవనముల యందయిననూ ఒకే విధమయిన వెన్నెలను కాయును కదా!

శ్లో. అరాళం తే పాళీయుగళ మగరాజన్యతనయే
న కేషామాధత్తే కుసుమశర కోదణ్డ కుతుకమ్।
తిరశ్చీనో యత్ర శ్రవణపథ ముల్లఙ్ఘ్య విలస
న్నపాఙ్గ వ్యాసఙ్గో దిశతి శరసన్ధాన ధిషణామ్॥ 58

తా. ఓ పర్వతరాజ కుమారీ! వంకరగా ఉన్న నీ చెవి తమ్మెలను జూడగా మన్మథుని ధనుస్సులని ఎవరికి తోపకుండా ఉండగలదు! నీ నేత్రముల కొనలు అడ్డముగా చెవితమ్మెలను దాటి వ్యాపించియుండుటచే వానిని నందఱును పూన్చిన (మన్మథ) బాణములట్లుగా తలచుచుందురు.

శ్లో. స్ఫురద్గణ్డాభోగ ప్రతిఫలిత తాటఙ్కయుగళం
చతుశ్చక్రం మన్యే తవ ముఖమిదం మన్మథ రథమ్।
యమారుహ్య ద్రుహ్యత్యవనిరథ మర్కేన్దుచరణం
మహావీరో మారః ప్రమథపతయే సజ్జితవతే ॥ 59

తా. నీ రెండు చెవికమ్మలు నీ మెఱుఁగు చెక్కిళులయందు ప్రతిఫలించి నాలుగుగా తోచుచున్న యీ నీముఖమును నాలుగు చక్రములు గల మన్మథుని రథముగా తలచెదను. ఈ రథము నెక్కి మన్మథుఁడు సూర్యచంద్రులు చక్రములుగా గల భూమియనే రథమునెక్కి గొప్ప ప్రమథసైన్యమును వెంటఁ దీసికొని వచ్చిన యీశ్వరునికి ద్రోహము చేయుచున్నాడు కదా.

నిడుపైన నీదు నరవిరి నీలికలువ చూపు జిగినిఁ
దడుపుము దయతో నను శివ! దౌ నున్న దీనుని! నౌదుఁ
గడు ధన్యుఁడను! నీకు హాని కలుగదె దాన! జాబిల్లి
యడవులు మేడలైన నొకయచ్చుఁ గురియద వెన్నెలను! 57

పూవుదూపులవాని వింటి పోలిక తోఁపక యున్నె
నీ వాఁక చెవితమ్మెల దొయినిం గన నెవ్వానికైన!
భావింప నౌచేండె నీయపాంగపుఁ బ్రసృతి యడ్డంబు
గా వీను గతి దాట శరముఁ గార్ముక మునఁ బూన్చినట్లు! 58
(వాఁక=వంకర)

చెవికుండలములు రెండు నునుఁజెక్కిళులఁ బ్రతిఫలింప
నవి నాల్గు కల్లుల నొప్పు నతనుని తేరుగ తావ
క వదనమెంతు! రవి హిమకరచక్ర భూరథరథికి
నవఘుళ ప్రమథగణముల కధిపతి కావహాయత్త
శివునికా రథమెక్కి మరుఁడు జెట్టియై కీడ్వెట్టుచేండె! 59
(కల్లు=రథచక్రము)

శ్లో. సరస్వత్యాస్సూక్తీ రమృతలహరీ కౌశలహరీః
పిబన్త్యాః శర్వాణీ శ్రవణచులుకాభ్యా మవిరళమ్।
చమత్కారశ్లాఘాచలిత శిరసః కుణ్డలగణో
ఝణత్కారైస్తారైః ప్రతివచనమాచష్ట ఇవ తే॥ **60**

తా. శర్వాణీ! అమృత ప్రవాహపు మాధుర్యమును మించిన మధురమయిన పలుకులతో సరస్వతీదేవి నిన్ను చేయు స్తోత్రములను చెవులనెడు పుడిసిళ్ళ చేత చక్కగా త్రాగుచూ, ఆ స్తోత్రముల లోని చమత్కారములను మెచ్చుకొనుచూ శిరస్సును ఆమోదముతో ఊపుచుండగా నీ యొక్క కర్ణాభరణములు ఝణత్కార ధ్వనులచే ఔనౌననుచు ప్రత్యుత్తరము నిచ్చుచున్నట్లుగా ఉన్నది.

శ్లో. అసౌ నాసా వంశ స్తుహినగిరి వంశధ్వజపటి
త్వదీయో నేదీయః ఫలతు ఫలమస్మాక ముచితమ్ ।
వహత్యన్తర్ముక్తా శ్శిశిరకర నిశ్వాస గళితం
సమృద్ధ్యా యత్తాసాం బహిరపి స ముక్తామణి ధరః ॥ **61**

తా. హిమవంతునివంశమునకుఁ గీర్తిని దెచ్చు పతాకము వంటి యోదేవీ! నీ నాసావేణువు సన్నిహితమై మాకిష్టఫలమునిచ్చుగాక. అది లోపల ఎడమదగు చంద్రనాడీ శ్వాస వలన ముత్తెములను దాల్చును గదా. అట్లే వెలుపలను గూడ వామ నాసాగ్రమందు చంద్రనాడీరూపమైన యూర్పుచే జాఱివచ్చిన ముత్యమును ధరించుచున్నది.

సౌందర్యలహరి

అమృతప్రవాహ కౌశలము హరియించే వాణి సూక్తి చతు
రిమ ననిశముఁ జెవి పుడిసిలిదువఁ ద్రావుచేను దన్నెపు
ణమున కుబ్బుచే శిరఃకంపనము సేయ నీ కర్ణకుండ
లముల గణగణ రవములు ప్రత్యుత్తర మిడినట్లుండె
సముదము వ్యక్తపరచేచే శర్వాణి నీ మెప్పుదలను! 60

నీదు నాసావంశ మెపుడు నికట ముచిత ఫలమును బ్ర
సాదించుఁ గాత మాకు హిమశైల వంశధ్వజపటి! సు
ధాధామ నిశ్వాస గళిత తౌతిక వహియయి నాసి
కాదండ మంతరాన, వెలిఁ గదియించు చుండె ముత్యమును! 61
(తౌతికము=ముత్యము)

శ్లో. ప్రకృత్యారక్తాయా స్తవ సుదతి దన్తచ్ఛద రుచేః
ప్రవక్ష్యే సాదృశ్యం జనయతు ఫలం విద్రుమలతా ।
న బిమ్బం తద్బిమ్బ ప్రతిఫలన రాగా దరుణితం
తులా మధ్యారోఢుం కథమివ న లజ్జేత కలయా ॥ 62

తా. చక్కని పలువరుసలు కలిగిన ఓ తల్లీ! స్వభావము చేతనే ఎఱ్ఱని కాంతులు చిమ్ముచున్న నీ పెదవుల సారూప్యముగా ఈ ప్రపంచమున చెప్పవలెనన్నచో "పగడము" తీగకు ఒక పండు పండినచో పోలిక కాగలదేమో. బింబఫలము యొక్క (దొండపండు) కాంతితో పోల్చుదమన్నచో అది కూడా నీ పెదవుల యొక్క అరుణకాంతి ప్రతిఫలించుటచే చేకూరినది. అది నీ పెదవుల కాంతికి పదునారవ పాలైనా సామ్యమగుటకు కూడ సిగ్గుపడవలసినదే!

శ్లో. స్మితజ్యోత్స్నా జాలం తవ వదన చన్ద్రస్య పిబతాం
చకోరాణామాసీ దతి రసతయా చఞ్చుజడిమా ।
అతస్తే శీతాంశో రమృత లహరీ మామ్లరుచయః
పిబన్తి స్వచ్ఛన్దం నిశినిశి భృశం కాఞ్జికధియా ॥ 63

తా. చంద్ర బింబము వంటి నీ ముఖమున జనించు చిరునవ్వులను వెన్నెల కాంతులను త్రాగుచున్న చకోరపక్షుల ముక్కులకు అతి మాధుర్యము వలన అరుచి కలిగి, అవి పులుపునందు కోరిక కలిగి, చంద్రుని యొక్క అమృత ప్రవాహమును పుల్లటి రుచి కలిగిన గంజిగా తలపోసి ప్రతి రాత్రియు చంద్రుని అమృత కిరణాలను ఇష్టముగా త్రాగుచున్నవి.

పగడపు లతకుఁ బుట్టునెడ పండుఁ జెప్పుదు దాని నైజ
ముగ నెఱ్ఱనగు నీ పెదవుల పోలికకు సుదతి! తూఁగఁ
దగదు బింబఫలమ్ము నౌటఁ దన కావి నీ మోవి రంగు
కగు ప్రతిబింబము! లజ్జకగు పదాఱవు పాలుఁ గాక! 62

త్రావఁ ద్రావఁ జకోరకములు దావక ముఖచంద్ర భవము
లౌ విహసన చంద్రికాచయము, నతి మధురతఁ గోలు
పోవ నోటిరుచి, జాబిల్లి పొలయించే వెన్నెల సుధను
ద్రావుచేన్నవి కడు, న్నిశల భ్రమియించి పుల్లగంజి యని! 63

శ్లో. అవిశ్రాన్తం పత్యుర్గుణ గణకథామ్రేడన జపా
జపాపుష్పచ్ఛాయా తవ జనని జిహ్వా జయతి సా।
యదగ్రాసీనాయాః స్ఫటిక దృషదచ్ఛ చ్ఛవిమయీ
సరస్వత్యా మూర్తిః పరిణమతి మాణిక్యవపుషా ॥ 64

తా. అమ్మా! జపాకుసుమము వలె ఎఱ్ఱనైన నీ నాలుక నిరంతరమూ నీ పతి గుణగణ కథలను పదేపదే జపించుచూ విలసిల్లుచున్నది. ఆ కారణమున నీ నాలుక చివరి భాగమున ఉన్న శుద్ధ స్ఫటికపు తెల్లని రంగు కలిగిన సరస్వతీదేవి కూడా మాణిక్యము వలె ఎఱ్ఱని వన్నె కలదై ప్రకాశించు చున్నదైనది కదా!

శ్లో. రణే జిత్వా దైత్యా నపహృత శిరస్త్రైః కవచిభి
ర్నివృత్తైః చణ్డాంశ త్రిపురహర నిర్మాల్య విముఖైః।
విశాఖేన్ద్రోపేన్ద్రైః శ్శశివిశద కర్పూర శకలాః
విలీయన్తే మాత స్తవ వదన తామ్బూల కబళాః ॥ 65

తా. అమ్మా! రాక్షసులను యుద్ధమందు జయించి వచ్చి, తమ తలపాగాలను కవచములను తొలగించిన వారు, చండుడు అను ప్రమథునికే అనుభవింప హక్కు ఉన్న శివ నిర్మాల్యమునందు విముఖులయిన వారునూ అగు కుమార స్వామి, ఇంద్రుడు, విష్ణువు మొదలగువారిచే, చంద్రుని వలె స్వచ్ఛమయిన, నిర్మలములు అయిన పచ్చ కర్పూరపు పలుకులతో కూడిన నీ నోటియందలి తాంబూలపు ముద్దలు ప్రసాదముగ గ్రహించబడుచున్నవి!

శ్లో. విపఞ్చ్యా గాయన్తీ వివిధ మపదానం పశుపతేః
త్వయారబ్ధే వక్తుం చలితశిరసా సాధువచనే।
త్వదీయై ర్మాధుర్యై రపలపిత తన్త్రీ కలరవాం
నిజాం వీణాం వాణీ నిచుళయతి చోళేన నిభృతమ్ ॥ 66

తా. సరస్వతీదేవి నీ ఎదుట పరమ శివుని విజయగాథలను తన వీణ కచ్ఛపితో పాడుచుండగా, నీవు సంతోష ప్రకటనముగా తలను ఊపుతూ ప్రశంసా వాక్యములు పలుకుటకు ఉద్యుక్తవౌచుండగా, ఆ నీ మాటలందలి అవ్యక్త మాధుర్యమునకు, తన యొక్క వీణా తంత్ర కలరవము సాటిరాదని యెంచి వాణి తన యొక్క వీణను గుడ్డ ముసుగుతో కానరాకుండా కప్పివేయుచున్నది!

ఎడతెగక జననీ నీదు నింటివాని గుణ కథలను
బడిపడి జపియించుచేచేన్ భవజ్జపాసుమవర్ణ రసన
యడరుచేన్న యది! జిహ్వాగ్ర మందున్న పటికపుఁ దెలుపు
నుడుల చెలియుఁ గెంపురంగును వహించే నొడలిది యయ్యో! 64

జననీ! యని నసురులపయి జయమంది, తలకాపుఁ గవచ
ము నుడిపి, శివుని నిర్మాల్యమును చండు సొంత మంచోల్ల
ని నెమిలి రౌతు మాధవుఁ డనిమిషాధిపుఁడు, నీ శశి సిత
పు నెలవత్తుల నోటి విడియపుఁ గబళ ప్రాప్తులౌచేంద్రి! 65
(నెలవత్తులు=కర్పురపు పలుకులు)

పశుపతి మహనీయ వివిధ వరకృత్యముల కచ్ఛపిని గొ
ని సలుపు చేండఁ గీర్తనము, నీవు వాణిఁ బొగడఁ బోవఁ
గ శిరమూపుచేఁ, దన వీణఁ గల తీవెల స్వని నీ వాక్సు
రసముచే నగునని నవ్వులకుఁ బాలు వల్లకిన్ గుడ్డ
ముసుఁగిడి చేప్పున పలుకుపొల్తుక కప్పుచేన్నయది! 66

శ్లో. కరాగ్రేణ స్పృష్టం తుహినగిరిణా వత్సలతయా
గిరీశేనోదస్తం ముహు రధరపానాకులతయా ।
కరగ్రాహ్యం శమ్భోర్ముఖ ముకురవృన్తం గిరిసుతే
కథం కారం బ్రూమ స్తవ చుబుక మౌపమ్య రహితమ్ ॥ **67**

తా. పర్వత రాజ కుమారీ! నీ చుబుకము నీ తండ్రిచే గారాబముగా చేతి కొసలచే పుణుక బడినది. నీ పతి అయిన శివుని చేత అధర పాన వేళ తత్తరపాటున మాటి మాటికి పైకి ఎత్తబడినది. శివుని చేత పట్టుకొనబడు నీ ముఖము అనెడు అద్దమునకు పిడి వలెనున్నది. నీ చుబుకమును వర్ణించటానికి ఉపమానమే లేదు కదా.

శ్లో. భుజాశ్లేషాన్నిత్యం పురదమయితుః కణ్టకవతీ
తవ గ్రీవా ధత్తే ముఖకమలనాళ శ్రియ మియమ్
స్వతః శ్వేతా కాలాగరు బహుళ జమ్బాలమలినా
మృణాళీ లాలిత్యం వహతి యదధో హారలతికా ॥ **68**

తా. త్రిపురాంతకుడయిన ఈశ్వరుని కౌగిలింత అనుభవించుట వలన నిత్యమూ రోమాంచితమగు నీ మెడ, ముఖ కమలము అను పద్మము యొక్క కాడ యొక్క సోయగమును వహించుచున్నది. ఎందువలన అనగా ఆ కంఠము క్రింది భాగమున సహజముగా తెల్లనిదయి, విస్తారమయిన నల్లని అగరు అను బురద చేత మలినమయినదైన తీగవంటి హారము తామరలత యొక్క లాలిత్యము వహించుచున్నది.

కొమరిత గోమున మంచుకొండ పుణికినది! చుంబ
నము నెఱపంగ నధరమున శివుఁడు పరిపరి తత్త
రముగ నెత్తినది! ముఖ ముకురముఁ బట్టుకొన శంభునికిఁ గ
రమునఁ బిడిగనైనది! యతులము గిరిసుత త్వదీయ చుబు
కము దాని నెట్లువర్ణింపఁగాఁ జాలుదుము పోల్కి లేమి! 67

పుర దమను గయి కౌఁగిలి నెపుడు పులకరమందు నీ ని
గరణము త్వన్ముఖ కమలకాండపుఁ జెలువునం బరఁగు!
వరలు నధో హారలతిక స్వాభావ్య సితమయ్యు నలుప
గరు వడుసు మురికిఁ బడిన కంజాతవృంత సుందరత! 68

శ్లో. గళే రేఖాస్తిస్రో గతిగమక గీతైక నిపుణే
వివాహ వ్యానద్ధ ప్రగుణగుణసజ్ఖ్యా ప్రతిభువః।
విరాజన్తే నానావిధమధుర రాగాకరభువాం
త్రయాణాం గ్రామాణాం స్థితినియమ సీమాన ఇవతే ॥ 69

తా. సంగీత గతికి సంబంధించిన (మార్గ దేశి యను) పద్ధతులలో పాడుట యందు గమకములందు నిపుణురాలవైన తల్లీ! నీ కంఠమున కన్పడు మూడు ముడుతలు, వివాహ సమయమున కట్టబడిన, పెక్కుదారములను కలిపి ముప్పేటలుగా పేనబడిన, మంగళ సూత్రమును జ్ఞప్తికి తెచ్చుచున్నవి. ఆ వళులు అనేక రకములైన రాగములకు మూలములైన మూడు (షడ్జమం, గాంధారం, మధ్యమం అనే) గ్రామముల (స్వరముల) ఉనికి కొఱకు ఏర్పాటు చేసిన సరిహద్దుల వలె ప్రకాశించుచున్నవి.

శ్లో. మృణాళీ మృద్వీనాం తవ భుజలతానాం చతసృణాం
చతుర్భిః సౌన్దర్యం సరసిజభవః స్తౌతి వదనైః।
నఖేభ్యః సన్త్రస్యన్ ప్రథమ మథనా దన్ధకరిపోః
చతుర్ణాం శీర్షాణాం సమ మభయ హస్తార్పణధియా। 70

తా. తన అయిదవ తలను, అంధకాసురునికి విరోధి అయిన పరమ శివుడు, తన గోళ్ళతో పెరికి వేయుట వలన మిక్కిలి భయపడిన బ్రహ్మ, తన మిగిలి యున్న నాలుగు తలలకు మొత్తంగా అభయ హస్తములను ఇచ్చునను తలపుతో తన నాలుగు నోళ్ళతో తామర తూడుల వలె మృదువయిన నీ నాలుగు చేతుల సౌందర్యాన్ని ప్రస్తుతించుచున్నాడు!

గతి గమకాలాప నిపుణ! కల్యాణ వేళ కట్టఁబడి
న తిగపోగుల తాళి యందునం గల సూత్రసంఖ్యకును
బ్రతినిధిగ గళమున వళి త్రయము రసమధుర రాగ
గతి జన్మ మూలములవు స గ మ స్వర సీమలై వరలు! 69

గతమునఁ దన తల నొకటి ఖండించిన శివు నఖమ్ము
లు తలకింపఁ దన నలు తలలు నభయహస్తములఁ గొనఁ
జతురాననుఁడు నాల్గు నోళ్ళ సన్నుతించేచే నుండె నీదు
లతలఁ బోని బిసతంతు మృదులపు నలు చేతుల సొబగు! 70

శ్లో. నఖానా ముద్యోతైః నవనళిన రాగం విహసతాం
కరాణాం తే కాన్తిం కథయ కథయామః కథముమే।
కయాచిద్వా సామ్యం భజతు కలయా హన్త కమలం
యది క్రీడత్ లక్ష్మీ చరణతల లాక్షారస చణమ్॥ 71

తా. ఉమా దేవీ! అప్పుడప్పుడే వికసించిన కమలముల (ఎఱ్ఱని) కాంతిని పరిహసించుచున్న నీ చేతుల కాంతిని ఎట్లు వర్ణించగలనో చెప్పుము. ఉత్త కమలాలతో సామ్యం చెప్పటం కుదరదు. కమలాలయ అయిన లక్ష్మీదేవి పాదముల కున్న లత్తుక రసమంటి అరుణిమ కాంతిని పొందిన యెడల కొద్దిగానైనా పోల్చవచ్చునేమో!

శ్లో. సమం దేవి స్కన్ద, ద్విపవదన పీతం స్తనయుగం
తవేదం నః ఖేదం హరతు సతతం ప్రస్నుత ముఖమ్।
యదాలోక్యాశఙ్కాకులిత హృదయో హాసజనకః
స్వకుమ్భౌ హేరమ్బః పరిమృశతి హస్తేన ఝుటితి॥ 72

తా. ఒకే సమయమున కుమారులు అయిన కుమారస్వామి గజముఖు లిర్వురికినీ పాలు గుడుపు ఆ స్తన ద్వయము మా ఖేదములను తొలగించు గాక! పాలు కారుచున్న నీ వక్షోజముల జంటను చూసి గణపతి తన శిరః కుంభములు ఇచ్చటకు వచ్చెనేమో అని తలచి తొండముతో తన తలను తడిమి చూసుకుంటూ నవ్వు గొల్పుచున్నాడు కదా.

శ్లో. అమూ తే వక్షోజా వమృత రసమాణిక్య కుతుపౌ
న సన్దేహస్పన్దో నగపతి పతాకే మనసినః।
పిబన్తౌ తౌ యస్మా దవిదిత వధూసఙ్గ రసికౌ
కుమారావద్యాపి ద్విరదవదన క్రౌఞ్చదళనౌ॥ 73

తా. పర్వత రాజు అయిన హిమవంతునికి సౌభాగ్యము తెచ్చిన ఓ తల్లీ, నీ కుచములు అమృత రసముతో నిండి, మాణిక్యములతో నిర్మింపబడిన తోలు సిద్దెలు అనుటకు మాకే సందేహమూ లేదు. ఎందుకనగా ఆ కుచముల పాలు త్రాగిన గణపతి, కుమారస్వాములు స్త్రీల సాంగత్యమనునది ఎఱుగక ఇప్పటికినీ బాలురు గానే ఉన్నారు గదా!

క్రొత్త చెందమ్మి పూరంగుఁ గొక్కిరించెడు గోరులఁ దళు
కొత్తు నీ చేతుల యన్నుఁ గొనియాడ నెట్టులవు నుమ!
ఉత్త తామర కాదె పిసరు నుద్ది! మసలు లచ్చి కాలి
లత్తుక యంటుచోఁ గాఁగల దనవచ్చుం బోలిక యది! 71
(చెందమ్మి=ఎఱ్ఱతామర. ఉద్ది=సమానము)

కరిముఖ స్కందుల నేక కాలమునం గుడిపెడు త్వ
దురసిజ యుగ్మము సతత ముడుపుత మా ఖేదములను!
పరికించి దేవి నీ గుబ్బ పాలూరు చేనులఁ బిళ్ళారి
కరమునఁ దడవుకొంచుఁ దల గబ్బాటుఱిది నవుఁ గొల్పు! 72
(గబ్బాటు=కలవరము. ఉఱిది=వడి)

అగపతి భాగ్య స్వరూప! అమృత రసభర మాణిక్య
పు గరుసు సిద్దెలనఁ గుచములు నీవి మదిలేదనుమ, మె
లఁగ నవిదిత రసికులయి లలనల కూటమి యందు
నఁ గుమార గణపతులు గతన కద నీ చేన్బాల కుడుపె! 73

శ్లో. వహత్యమ్బ స్తమ్బేరమ దనుజ కుమ్భ ప్రకృతి భిః
సమారబ్ధాం ముక్తామణిభి రమలాం హార లతికామ్ ।
కుచాభోగో బిమ్బాధర రుచిభి రన్తశ్శబలితాం
ప్రతాప వ్యామిశ్రాం పుర దమయితుః కీర్తిమివతే॥ 74

తా. అమ్మా! నీ వక్షఃస్థలమున నున్న గజాసురుని కుంభములందు గల ముత్యములచే కూర్చబడినదియూ, నిర్మలమైనదియూ, అయిన తీగ వంటి హారము, దొండపండు వంటి నీ క్రింది పెదవి చిమ్ము కాంతులచే చిత్ర వర్ణముగా చేయబడి, పురాంతకుడైన శివుని పరాక్రమముతో కూడిన కీర్తిని వహించుచున్నట్లుగా కనబడుచున్నది.

శ్లో. తవస్తన్యం మన్యే ధరణిధరకన్యే హృదయతః
పయః పారావారః పరివహతి సారస్వతమివ।
దయావత్యా దత్తం ద్రవిడశిశురాస్వాద్య తవ య
త్కవీనాం ప్రౌఢానా మజని కమనీయః కవయితా॥ 75

తా. పర్వతకన్యా! నీ చనుబాలను హృదయమునుండి ప్రవహించుచున్న వాఙ్మయ పాలసముద్రము వలె నేను భావించుచున్నాను. కాకున్న వాత్సల్యముతో నీవు ఇచ్చిన స్తన్యము త్రాగి ఈ ద్రవిడ శిశువు (శ్రీ శంకర భగవత్పాదులు) ప్రౌఢకవులలో ఇంతటి కమనీయ కవి కాజాలడు. కదా!

శ్లో. హరక్రోధ జ్వాలావళిభి రవలీఢేన వపుషా
గభీరే తే నాభీసరసి కృతసఙ్గో మనసిజః।
సముత్తస్థౌ తస్మా దచల తనయే ధూమలతికా
జనస్తాం జానీతే తవ జనని రోమావళి రితి॥ 76

తా. పర్వత సుతా! మన్మథుడు తన శరీరము పరమ శివుని కోపాగ్ని కీలలతో చుట్టబడగా నీ యొక్క లోతయిన నాభి మడుగున దూకి అక్కడ ఉండిపోయెను. కాలుచున్న వాని శరీరము చల్లారుట చేత వెడలిన పొగ తీగ బయటకు వ్యాపించగా, దానినే జనులు నీ యొక్క నూగారుగా తలచుచున్నారు.

సౌందర్యలహరి

అమ్మ! నీ పాలిండ్ల సీమ యలరారు, గజదైత్య కింకి
రమ్ముల లోని ముత్తియములను గూర్చి చేయఁబడి, విమ
లమ్మయి, నీదొండ పండు రంగు క్రీఁబెదవి కాంతితతి
చిమ్ములఁ జిత్ర వర్ణములఁ జెందిన హారలతిక, పు
రమ్ముల్ దమించిన శివ పరాక్రమ కీర్తి వహించి! 74

ఎంచెద నీ చేనుఁబాల నెడద యందుద్భవించి ప్రవ
హించే సారస్వత క్షీరభృత్సరస్వంత మేను! దయ
నించి నీ కుడిపిన స్తన్య మెగఁగ్రోలి యీ ద్రవిడ శిశు
వెంచే మహాప్రౌఢకవుల నింతటి కవియయ్యె గిరిజ! 75

అచలసుతా! మదనుండు హరుని క్రోధాగ్ని కీలావ
లి చెలఁగ మెయిఁ జుట్టి, తాఁ బడెన్ నీదు లోతైన పొక్కి
లి చెఱువు, నామేని నుండి లేచిన పొగతీవెలనె త
లఁచే చేంద్రు నూఁగారటంచుఁ బ్రజ జననీ తమ మదిని! 76

శ్లో. యదేత త్కాళిన్దీ తనుతర తరఙ్గా కృతి శివే
కృశే మధ్యే కిఞ్చిత్తవ జనని యద్భాతి సుధియామ్।
విమర్దా దన్యోన్యం కుచకలశయో రన్తరగతం
తనూభూతం వ్యోమ ప్రవిశదివ నాభిం కుహరిణీమ్॥ 77

తా. అమ్మా! శివా! ఆలోచించు వారలకు, నీ యొక్క సన్నని నడుము నందు, ముందుగా కనపడుచున్న, యమునా నది యొక్క అతి సన్నని కెరటము యొక్క రూపమన్నట్లు, నల్లనైన చిన్న వస్తువొకటి (రోమలత), నీ కుచ కుంభములు ఒకదానితో నొకటి ఒరసికొనుట వలన, వాటి మధ్యన ఉన్న (నల్లని)ఆకాశము, చిన్నదయి, క్రింద నాభి యను గుహ వరకు, జారినదిగా కనబడుచున్నది!

శ్లో. స్థిరో గఙ్గావర్తః స్తనముకుళ రోమావళి లతా
కలావాలం కుణ్డం కుసుమ శరతేజో హుతభుజః।
రతేః లీలాగారం కిమపి తవ నాభిః గిరిసుతే
బిలద్వారం సిద్ధేః గిరిశ నయనానాం విజయతే ॥ 78

తా. నీ యొక్క నాభిస్థానము చలనము లేని గంగానది యొక్క సుడిగుండము. కుచములు అనెడి పూల మొగ్గలతో నిండిన నూగారు అనెడు తీగెకు పాదు. మన్మథుని తేజస్సు అనెడి అగ్నికి హోమకుండము. రతీదేవి విహరించు స్థలము. ఈశ్వరుని నేత్రముల తపస్సిద్ధికి గుహాముఖము. వర్ణించుటకు వీలు లేనిదై ఒప్పుచున్నది.

శ్లో. నిసర్గ క్షీణస్య స్తనతటభరేణ క్లమజుషో
నమన్మూర్తే ర్నారీ తిలక శనకైస్త్రుట్యత ఇవ
చిరన్తే మధ్యస్య త్రుటిత తటినీతీర తరుణా
సమావస్థా స్థేమ్నో భవతు కుశలం శైలతనయే ॥ 79

తా. నారీ తిలకా! పార్వతీ దేవీ! స్వభావ సిద్ధముగానే సన్నదై, కుచముల బరువుచే కొద్దిగా వంగి యుండి, మెల్లగా మెల్లగా తెగుచున్నట్లనిపించుచూ, తెగిన నది గట్టున ఉన్న వృక్షముతో స్థితి సమానమై, నిలకడగా ఉన్న నీ నడుమునకు సదా క్షేమమగు గాక.

జననీ శివా! ధీమతులకు సన్నని నీ నడుమందుఁ
గనుపట్టు నతి చిన్నదియగు కాళింది తటిని కడలి స
రణి నున్న నూఁగారు, కుచకలశము లొండొరుల యొరయిక
కు నలిగి, వాటి నడిమి మొగులుదారి కడు సన్నదై, గు
హ నుదరావర్తము దూరినట్టులఁ దోఁచే చేన్నయది! 77
(కడలు=అల మొగులుదారి=ఆకాశము)

కదలని గంగ నీటి సుడి కరువపట్టీ నీదు బొడ్డు!
అది చేన్నువు ననల నూఁగుటారు తీవియకుఁ బాదు! వల
పుదొర వెల్గుల నిప్పు గుండము! రతిలీలాగృహ ము! గిరి
సదన నయన సిద్ధికి గొబ సరబడి యొప్పుచేండె! 78
(కరువపట్టి=కొండ కూతురు. గొబ=గుహ. సరబడి=ద్వారము)

నైజ కృశమ్మై బరువయిన చేనుకట్టు కతన గిరి త
నూజ! నారీజన తిలక! నులి యొఱగిన రూపుతో న
వాజముగఁ దునియు వన్నువఁ ద్రుటిత తటినీ తటస్థ
భూజస్థితి మను నీదు నడుమునకు నిచ్చేలు క్షేమ మగుత! 79
(నులి=కొంచెము. వన్నువ=రీతి)

శ్లో. కుచౌ సద్యస్స్విద్య త్తటఘటిత కూర్పాస భిదురౌ
కషన్తౌ దోర్మూలే కనక కలశాభౌ కలయతా ।
తవ త్రాతుం భఙ్గా దలమితి వలగ్నం తనుభువా
త్రిధా నద్ధం దేవి త్రివళి లవలీ వల్లిభిరివ ॥ **80**

తా. దేవీ! ఎప్పటికప్పుడు చెమటలు పట్టుచున్న పార్శ్వములకు అంటుకొని ఉన్న రవికను పిగుల్చుటకు సిద్ధముగా ఉన్నవి, బాహు మూలములను ఒరుసుకొను చున్నవి, హేమ కుంభ కాంతి కలిగినట్టివి, అయిన కుచములను నిర్మించు చున్న మన్మథుడు, వీని బరువు వలన నీ సన్నని నడుమునకు భంగము కలిగి తునుగకుండా కాపాడుటకై, దానిని, లవలీ లతలచే ముప్పేటల కట్టినట్లుగా నీ నడుము మీది మూడు ముడుతలు ఉన్నవి!

శ్లో. గురుత్వం విస్తారం క్షితిధరపతిః పార్వతి నిజాత్
నితమ్బా దాచ్ఛిద్య త్వయి హరణ రూపేణ నిదధే।
అతస్తే విస్తీర్ణో గురు రయ మశేషాం వసుమతీం
నితమ్బ ప్రాగ్భారః స్థగయతి లఘుత్వం నయతిచ॥ **81**

తా. పార్వతీ దేవీ! కొండలకు రాజు అయిన నీ తండ్రి హిమవంతుడు తన కొండ నడుము నుండి విశాలత్వము, భారగుణములను తీసి వివాహ సమయమున నీకు అరణముగా నిచ్చెను. ఆ కారణమున నీ పిరుదులు విశాలమై, బరువైనవై, అతిశయముతో భూమిని కించపరచుచున్నవి. అందువలన భూమి చిన్నతనము పొందుచున్నది. (దేవికి భూమి కూర్చునే పీఠమై ఉన్నది కదా!).

ఈ శ్లోకంలో శంకరులు నితంబ అనే పదానికున్న కొండనడుము, పిఱుఁదు అనే రెండర్థాలను చమత్కారంగా ఉపయోగించారు.

చెమరించిన దెసలఁ దాలిచిన ఱైకను బిగుల్చు నవ్వి
ధమున చేక్కిలుల నొఱసెడు దరి కుచకుంభముల్ గూర్చి
న మరుఁడు దేవి! చేన్బర్వున నెడల కుండఁ గట్టెనొ న
డుమున లవలి తీవెలిప్పుడు త్రివళులుగఁ దోఁచే నవియ! 80

అరణముగా నిడె నీకు నగజ, హిమాద్రిపతి, తన
సరి నడ్మ నుండి తీసిన విశాలత్వము గురుత్వములను!
ధరణి నెల్లయుఁ గప్పి, నీ నితంబద్వయి, వెడఁద తనము
బరువను గుణముల మేల్మి ప్రాప్తి కతనఁ జిన్నఁబుచ్చె! 81

శ్లో. కరీన్ద్రాణాం శుణ్డాన్ కనక కదలీకాణ్డ పటలీ
ముభాభ్యా మూరుభ్యా ముభయమపి నిర్జిత్య భవతి ।
సువృత్తాభ్యాం పత్యుః ప్రణతి కఠినాభ్యాం గిరిసుతే
విధిజ్ఞే జానుభ్యాం విబుధకరి కుమ్భద్వయ మపి॥ 82

తా. అమ్మా! శాస్త్రములన్నియు తెలిసిన ఓ హిమవంతుని తనయా! నీవు ఏనుగుల తొండములు, బంగారు అరటి బోదెల సముదాయమును, నీ రెండు తొడల చేతను జయించి, పతియైన పరమ శివునికి మోకాళ్ళ మీద నమస్కరించు చుండుటచే కఠినములైన గుండ్రని మోకాళ్ళతో దేవతా గజమయిన ఐరావతము శిరః కుంభముల జంటను జయించి యుంటివి.

శ్లో. పరాజేతుం రుద్రం ద్విగుణ శరగర్భౌ గిరిసుతే!
నిషఙ్గౌ జఙ్ఘే తే విషమ విశిఖో బాఢమకృత ।
యదగ్రే దృశ్యన్తే దశ శరఫలాః పాదయుగలీ
నఖాగ్ర చ్ఛద్మాన స్సురమకుటశాణైక నిశితాః॥ 83

తా. గిరి పుత్రికా! అయిదు బాణములు కల మన్మథుడు, రుద్రుని జయించుటకు తన ఐదు బాణములు సరిపోవని తలచి, రెట్టింపైన అనగా పది బాణములతో, నీ పిక్కలను రెండు అంబుల పొదులుగా చేసుకొని, నీ పది కాలి వ్రేళ్ళను బాణములుగా చేసుకొని, ఆ కాలి గోళ్ళను బాణముల చివరనున్న ఉక్కు ముక్కలుగా చేసుకొనెను. నీకు నమస్కరించు దేవతల కిరీటముల ఒరిపిడికి, గోళ్ళ చివరి భాగములు అరిగి పోయి పదును పెట్టినవిగా ఉన్నవి!

శ్లో. శ్రుతీనాం మూర్ధానో దధతి తవ యౌ శేఖరతయా
మమాప్యేతౌ మాతశ్శిరసి దయయా ధేహి చరణౌ।
యయోః పాద్యం పాథః పశుపతి జటాజూట తటినీ
యయో ర్లాక్షాలక్ష్మీరరుణ హరిచూడామణి రుచిః॥ 84

తా. అమ్మా! ఏ పాదములు ఉపనిషత్తుల సిగపై ధరింపబడినవో, ఏ పాదములను కడుగుట కుపయోగించు జలము శివుని జటాజూటమందున్న (గంగా) నదియో, ఏ పాదముల లత్తుక కాంతి, విష్ణువు యొక్క కౌస్తుభ మణి కాంతియో, ఆ నీ పాదములను నా శిరస్సు నందు దయతో ఉంచుము.

గిరి కూఁతుర! విధిజ్ఞ! కరుల కేలులు నపరంజి వన్నె
యరఁటి బోదెలు రెంటి పయి జయము గొన్న తొడగెడ తోడఁ
బొరిఁ బతిఁ జోఁగిలింపఁగను మొఱకైన గుండ్ర మోకాళ్ళ
సురకరి మస్తకుంభముల జోడున్ జయించి యుంటివిగ! 82
(గెడ=జేత. పొరి=మాటిమాటికి)

గిరిసుతా! పంచశరుండు గెలువఁగ రుద్రు నిమ్మడి
శరముల పొదిగ నీ రెండు జంఘముల్ సేసె ధ్రువముగ!
చరణయుగ దశ నఖాగ్ర శరశిఖల్ పదను వెట్టఁబడి
సురకిరీటపు సానలపయిఁ జోడనౌ చేండె దొన దుగ! 83
(ఇమ్మడి=ద్విగుణము దున=అమ్ములపొది. దొగ=జేత)

ఏ చరణాల మిన్కు తల లెంచి తాల్చు శిరముల పయి!
నే చరణాల పాద్య జల మీశ జటాజూట తటిని!
ఏ చరణాల లక్క విడి యిందీవర శిరోమణిరుచి!
ఆ చరణాలు నీయవి దయన్నోపు మమ్మ నా తలను! 84
(విడి=ఎఱ్ఱని కాంతి)

శ్లో. నమోవాకం బ్రూమో నయన రమణీయాయ పదయోః
తవాస్మై ద్వన్ద్వాయ స్ఫుటరుచి రసాలక్తకవతే।
అసూయత్యత్యన్తం యదభిహననాయ స్పృహయతే
పశూనామీశానః ప్రమదవన కఙ్కేళితరవే॥ 85

తా. కనుటకు ఇంపైన తడి లత్తుక (ఎఱ్ఱని) కాంతితో ప్రకాశించు నీ పాదముల జంటకు ప్రణామములు చేయుచున్నాను! ఆ నీ పాదముల చేత తాడనమును కోరుచున్న ఉద్యాన వనమందు ఉన్న అశోక వృక్షములను చూచి పశుపతి అయిన ఈశ్వరుడు అసూయను చెందుచున్నాడు కదా!

శ్లో. మృషాకృత్వా గోత్ర స్ఖలన మథ వైలక్ష్య నమితం
లలాటే భర్తారం చరణకమలే తాడయతి తే
చిరా దన్త శ్శల్యం దహన కృత మున్మూలితవతా
తులాకోటిక్వాణైః కిలికిలిత మీశానరిపుణా ॥ 86

తా. పొరపాటుగా నిన్ను వేరొకరి పేరుతో పిలిచి, కలవరము చెంది, ఏమి చేయవలెనో తెలియక నీకు నమస్కారము చేసిన నీభర్త నుదుటను, నీవు పాదపద్మముచే తన్నగా, ఫాలాగ్నిచే దహించబడి చిరకాల శత్రువుగా ఉన్న మన్మథుడు, తన హృదయంలోని బాధ తొలగిపోయి, నీ కాలి అందెల చప్పుడుగా నవ్వినట్లు తోచును.

శ్లో. హిమానీ హన్తవ్యం హిమగిరి నివాసైక చతురౌ
నిశాయాం నిద్రాణం నిశి చరమభాగే చ విశదౌ ।
వరం లక్ష్మీపాత్రం శ్రియ మతిసృజన్తౌ సమయినాం
సరోజం త్వత్పాదౌ జనని జయత శ్చిత్రమిహ కిమ్ ॥ 87

తా. అమ్మా! మంచుపర్వతము నందు నివసించుట యందు మిక్కిలి నేర్పు గలవి నీ పాదములు. రాత్రి యందునూ, తెల్లవారుఝామున యందునూ నిర్మలముగా ప్రకాశించుచూ సమయాచార భక్తులకు లక్ష్మీప్రదములై యున్నవి. మంచుచే నశింపబడునదియు, రాత్రికి ముడుచుకుని పోవునవిదియు, లక్ష్మీ దేవికి కొంత సేపు మాత్రమే నివాసము అయిన పద్మమును నీ పాదములు (శ్రేష్ఠత్వములో) జయించుచున్నవి కదా. ఇందులో వింత ఏమి ఉంది!

లాక్షారసస్ఫుటరుచి విరాజిత రక్తవర్ణయుత
వీక్షాయుగ రమణీయత రహించే పద్వయి కందును నతి!
త్ర్యక్షుఁ డసూయఁ గొన్చుండుఁ దదభిహతి నభిలషించే
కక్షాంతర ప్రమదవన కంకేళి తరునెంచి తద్ద! 85

ఏమఱు పాటునఁ బేరు నెవరిదో పెట్టి నిన్ బిలిచి,
నీముందుఁ ద్రప సాఁగిలు పతినిం గోపనవయి నీ యజ్జ
తామరతోఁ దన్న నుదుటఁ దన్నిటలాగ్ని దగ్ధుఁడగు
కాముఁ డీశారి నవ్వినటుఁ గాలియందెల సడి దోఁచె
నా మరుని చిరకాల హృదయస్థ శల్యమ్మూడిన రహి! 86

జనని! నీ యంఘ్రులు శీత శైలనివాస నిపుణము
లు! నిశాంతమునను నిర్మలములు! సమయాచారులకు నతి
ధనకరములు! జయింప, వర తర్షజ పాత్రముఁ దుహిన
గణ హతమున్నిశ మొగుడు కమలమున్ జిత్రమేమయ్యె! 87

శ్లో. పదం తే కీర్తీనాం ప్రపద మపదం దేవి విపదాం
కథం నీతం సద్భిః కఠిన కమఠీకర్పర తులామ్ ।
కథం వా పాణిభ్యా ముపయమనకాలే పురభిదా
యదాదాయ న్యస్తం దృషది దయమానేన మనసా ॥ 88

తా. అమ్మా! పార్వతీ! కీర్తులకు నెలవై, ఆపదలకు నెలవు కాని నీ పాదముల సుకుమారమైన పై భాగమును కవి శ్రేష్ఠులు తాబేలు వీపు చిప్పతో ఎట్లు (తప్పుగా) పోల్చినారో కదా! వివాహ సమయమున దయకలిగిన హృదయము కల ఈశ్వరుడు తన (కఠినమైన) చేతులతో నీ (మృదు) పాదములను ఎత్తి సన్నికల్లు మీద ఎట్లా ఉంచినాడో!

శ్లో. నఖై ర్నాకస్త్రీణాం కరకమల సఙ్కోచ శశిభిః
తరూణాం దివ్యానాం హసత ఇవ తే చణ్డి చరణౌ ।
ఫలాని స్వస్థేభ్యః కిసలయ కరాగ్రేణ దధతాం
దరిద్రేభ్యో భద్రాం శ్రియ మనిశ మహ్నాయ దదతౌ ॥ 89

తా. అమ్మా! చండీ! చిగురుటాకుల వంటి చేతులతో (సహజ ఐశ్వర్యవంతులైన) స్వర్గలోక వాసులయిన దేవతల కోర్కెలను తీర్చు కల్పవృక్షములను, దరిద్రులకు ఎల్లప్పుడూ శుభము, సంపదలను ఇచ్చు నీ పాదములు, దేవతా స్త్రీల పద్మముల వంటి చేతులను ముడుచుకొనునట్లు చేయు గోళ్ళు అను చంద్రుల చేత పరిహాసము చేయునట్లు ఉన్నవి!

శ్లో. దదానే దీనేభ్యః శ్రియ మనిశ మాశానుసదృశీ
మమన్దం సౌన్దర్య ప్రకర మకరన్దం వికిరతి।
తవాస్మిన్ మన్దార స్తబకసుభగే యాతు చరణే
నిమజ్జన్మజ్జీవః కరణచరణైః షట్చరణతామ్ ॥ 90

తా. అమ్మా! భగవతీ! దీనులకు వారి వారి కోర్కెలకు అనుగుణముగా సంపదలు ఇచ్చునదియు, అత్యంత లావణ్యము అను పూదేనెను వెదజల్లు కల్పవృక్ష పుష్పముల గుచ్ఛము వలె సొగసైనదియు అగు, నీ పాద కమలమునందు, మనస్సుతో కూడిన జ్ఞానేంద్రియ పంచకము అను ఆరు పాదములు కల తుమ్మెద వలె నేను అనే జీవుడను నిమగ్నుడ నగుదును గాక!

యశముల నివసతి యౌచు నాపదలకు నిర్వసతి య
గు సుమృదు త్వత్ప్రపదమునకుం బోల్కి నెటుఁ జెప్పిరో క
ద సుకవుల్ దేవి! మొప్పెయగు తాఁబేటి పైడిప్ప తోడ
ను! సనెకల్లు పయి నీ పదమును దయామతి శివుఁడు పరిణ
య సమయాన నెటుల రెండు హస్తాలఁ బట్టి పెట్టెనహో! 88
(మొప్పె= కఱకు, కఠినము)

సకల సురలకుఁ జండీ! కిసలయ కరాల శ్రీలిడు ని
రక తరువుల, నిరు పేదలకు మేలు కలుముల వైళ
మె కొలుపు నీ పాదము, లనిమిష భామల కయి దమ్ములను
ముకుళింపఁ జేయు తమ నఖపుట విధుగణ మెక్కిరించు! 89
(నిరక=నాక=స్వర్గ)

దీనుల కోర్కుల ననువు దీర్చు సిరుల ననారతము
దా నిచ్చునది, నిండు చేక్కఁదనపుఁ గాంతుల ప్రోవు పూవు
దేనియఁ జిలుకు కల్పక్షితిజ సుమగుచ్ఛ సదృక్ష
మౌ నీ శుభ చరణమున నిమగ్నుఁడై షట్కరణముల
నేనను జీవుఁడౌఁ గాక నిఁక నాఱు కాళ్ళతేఁటివలె! 90

శ్లో. పదన్యాస క్రీడా పరిచయ మివారబ్ధు మనసః
స్ఖలన్త స్తే ఖేలం భవన కలహంసా న జహతి ।
అత స్తేషాం శిక్షాం సుభగమణి మఞ్జీర రణిత
చ్ఛలాదాచక్షాణం చరణ కమలం చారుచరితే ॥ 91

తా. రమణీయమైన చరిత్ర కలిగిన ఓ తల్లీ! నీవు నడుచునప్పుడు నీ పాదముల ఒయ్యారపు లయను నేర్చుకొనవలెనని నీ పెంపుడు హంసలు అభ్యాసము చేయుచూ కాళ్ళు తొట్రుపడుచున్ననూ మానకున్నవి. నీ పాద పద్మముల యొక్క అందెల శబ్దములు వాటికి పాఠము చెప్పుచున్నట్లుగా ఉన్నది!

శ్లో. గతాస్తే మఞ్చత్వం ద్రుహిణహరి రుద్రేశ్వరభృతః
శివస్స్వచ్ఛచ్ఛాయా కపటఘటిత ప్రచ్ఛదపటః ।
త్వదీయానాం భాసాం ప్రతిఫలన రాగారుణతయా
శరీరీ శృఙ్గారో రస ఇవ దృశాం దోగ్ధి కుతుకమ్ ॥ 92

తా. అమ్మా! బ్రహ్మ విష్ణువు రుద్ర ఈశ్వరులు అను వేల్పులు నీకు మంచత్వమును పొంది యుండగా మంచముపై కప్పిన దుప్పటి వలె తెల్లగా ఉన్న సదాశివుడు నీ మేని ఎఱ్ఱని కాంతులను ప్రతిఫలిస్తూ శృంగార రసము మూర్తీభవించినట్లున్న శరీరంతో నీ కనులకు ఆనందము కలుగ జేయుచున్నాడు.

శ్లో. అరాళా కేశేషు ప్రకృతిసరళా మన్ద హసితే
శిరీషాభా చిత్తే దృష దుపల శోభా కుచతటే ।
భృశం తన్వీ మధ్యే పృథు రురసిజారోహ విషయే
జగత్త్రాతుం శమ్భోర్జయతి కరుణా కాచిదరుణా॥ 93

తా. అమ్మా! జగన్మాతా! కురులయందు మాత్రమే వంకర కలిగి, చిరునవ్వు నందు సహజమైన చక్కదనము కలిగి, మనస్సునందు దిరిసెన పూవు వలె మెత్తదనము కలిగి, పాత్రములవంటి చనుకట్టు కలిగి, నడుము సన్ననై, పాలిండ్ల ప్రదేశము, పిఱుదులు, విశాలమై అనిర్వచనీయ మయినదియు, పరమ శివుని కరుణా స్వరూపమయిన అరుణ అను శక్తి లోకములను రక్షించు మహిమ కలదిగా ప్రకాశించుచున్నది!

రమణీయ చరిత! నీ యింటి రాయంచే లభ్యసించుచేను
దమ నడలు హొయలొలుకు విధమ్మలవడు క్రీడల, నవి
గమనము విడువవు కాళ్ళు గతి తప్పుచున్నను! నీ ప
ద మణి మంజీర ధ్వనులు, చదలుకోళ్ళ కిచ్చుచున్నయటు
ల మదిఁ దోఁచును శిక్ష, నీ విలాసపు నడకలు నేర్వ! 91
(చదలు కోళ్ళు=హంసలు)

నలువ రుద్రుఁడు హరీశ్వరులు నల్వురు నీకు మంచముగ
వెలయు నధికృతిని గొనిరి! వెల్ల వెల్గుఁ బయి పఱచెడు
వలిపమైనట్టి యీశ్వరుఁడు త్వత్తన్వరుణ కాంతుల ప్రతి
ఫలనాన శృంగార రసము వపువూని నట్లెఱ్ఱ మేన
నలరుచుఁ గల్గించు చుండె నానందమును నీ కనులకు! 92

నెరియై నెఱుల, చిరునవుల నెరిలేక సరళమయి, పువు
దిరిసెన మెత్తన యయి హృదిని, చేనుకట్టు పట్టున కొ
మరుమిగులుచు సన్నెగుండు మాదిరి, నడుము సన్నమయి
పిఱుఁదులఁ జేనుల స్థూలమయి విలసిలు శంభు కనికర
మరుణ స్వరూపమీ జగతి నాదుకొనుటకున్న యదియ! 93
(నెరి=వంకర. నెఱి=వెండ్రుకలు. కొమరుమిగులు=అందగించు)

శ్లో. కళఙ్కః కస్తూరీ రజనికరబిమ్బం జలమయం
కళాభిః కర్పూరై ర్మరకతకరణ్డం నిబిడితమ్ ।
అతస్త్వద్భోగేన ప్రతిదిన మిదం రిక్త కుహరం
విధిర్భూయోభూయో నిబిడయతి నూనం తవ కృతే ॥ **94**

తా. చంద్రబింబము లోని మచ్చ కస్తూరి. ఆ బింబమంతా నీటితో నిండి ఉన్నది. చంద్రుని కళలు కర్పూరపు పలుకులు. అది మరకతమణులచే నిర్మించబడిన పెట్టె. అందులోనుండి పన్నీరు, కస్తూరి, కర్పూరము పలుకులు రోజూ నీవు ఉపయోగించుట వలన ఖాళీ అయిన వాటిని బ్రహ్మ దేవుడు మాటిమాటికి నింపును. ఇది సత్యము.

శ్లో. పురారాతే రన్తః పురమసి తత స్త్వచ్చరణయో
స్సపర్యా మర్యాదా తరళకరణానా మసులభా ।
తథా హ్యేతే నీతాశ్శతమఖ ముఖాస్సిద్ధి మతులాం
తవ ద్వారోపాన్తస్థితిభి రణిమాద్యాభిరమరాః ॥ **95**

తా. అమ్మా! నీవు పురారి అయిన పరమ శివుని పట్టపు రాణివి అగుటచే నీ పాదపద్మములను పూజించు భాగ్యము చపల చిత్తులకు అంత సులభంగా లభించదు. అందువలననే ఇంద్రాది దేవతలు నీ అంతఃపుర ద్వారము వద్ద ఉన్న అణిమాది సిద్ధుల వలననే అభీష్టములు పొంది తృప్తిచెందుచున్నారు.

శ్లో. కళత్రం వైధాత్రం కతికతి భజన్తేన కవయః
శ్రియో దేవ్యాః కోవా న భవతి పతిః కైరపి ధనైః ।
మహాదేవం హిత్వా తవ సతి సతీనామచరమే
కుచాభ్యా మాసఙ్గః కురవక తరోరప్యసులభః ॥ **96**

తా. అమ్మా! సతీ! ఎందరెందరో కవులు సరస్వతీ దేవిని సేవింతురు కదా. (వాచస్పతు లౌతారు). ఎందరో ధనము సంపాదించి లక్ష్మీ పతులనే పేరు గడిస్తారు! కానీ పతివ్రతా శిరోమణీ! నీ కౌగిలింత పతి పరమేశ్వరునికి తప్ప నీ ఉద్యానవనమున ఉన్న గోరింట చెట్టునకు కూడా సులభము కాదు కదా.

కనఁబడు జాబిల్లి మచ్చే కస్తూరి, నీటిమయము తు
హినకర బింబము, కళలనెడు కప్రములు నిండి యున్న
మణి మరకతపు భరణిఁ, గమలజుఁడు దినదిన మీవు
గొని వాడ వట్టియౌ దానిఁ గూర్చి పూరించుఁ దా మఱల! 94

త్రిపురారి కీవు పట్టంపు దేవియౌ కతమునఁ దావ
క పద సపర్య నొనర్పఁ గాదు సుల్వు చపలులకు! సు
రపతి తదితర దేవత లరయఁగ నీ యింటి వాకిటను
దొరకెడు నణిమాది సిద్ధిఁ దులలేని తృప్తి గొన్చుంద్రి. 95

కవు లెందరెందరు బ్రహ్మ కాంతను గొల్చుట లేదు?
భువి కొంత ధనము గడించి పురుషులు కారొ లక్ష్మీపతు
లు? విభు శివునకుఁ దక్కం గలుగ నీదు చేనుకౌగిలింత
యవునే సులభము గోరింటకైన సతి! సతీమతల్లి! 96

శ్లో. గిరామాహుర్దేవీం ద్రుహిణ గృహిణీ మాగమ విదో
హరేః పత్నీం పద్మాం హర సహచరీ మద్రి తనయామ్ ।
తురీయా కాపిత్వం దురధిగమ నిస్సీమ మహిమా
మహామాయా విశ్వం భ్రమయసి పరబ్రహ్మ మహిషి ॥ 97

తా. అమ్మా! ఆగమవేత్తలు నిన్ను బ్రహ్మదేవుని ఇల్లాలు అగు సరస్వతీ దేవిగాను, విష్ణువు సతియగు లక్ష్మీదేవి గాను శివుని సహచరి అయిన పార్వతి గాను చెప్పుచున్నారు. కాని పరబ్రహ్మ మహిషీ! నీవు యీ ముగ్గురి కంటే భిన్నమైన నాలుగవ దానివై దుస్తరమైన అపార మాయచే సకల ప్రపంచమును భ్రమింప చేయుచున్నావు కదా.

శ్లో. కదా కాలే మాతః కథయ కలితాలక్తకరసం
పిబేయం విద్యార్థీ తవ చరణ నిర్ణేజనజలమ్ ।
ప్రకృత్యా మూకానామపి చ కవితా కారణతయా
కదాధత్తే వాణీముఖ కమల తామ్బూల రసతామ్ ॥ 98

తా. అమ్మా! బ్రహ్మ విద్యను అర్థించు నేను లత్తుక రసము కలుపబడిన నీ పాదోదకము ఎప్పుడు త్రాగుదునో కదా! ఆ నీరు మూగ వారికి సైతము కవిత్వమల్లు శక్తి నిచ్చు వాణీ ముఖపద్మ మందున్న తాంబూల రసము వంటిది కదా.

శ్లో. సరస్వత్యా లక్ష్మ్యా విధి హరి సపత్నో విహరతే
రతేః పాతివ్రత్యం శిథిలయతి రమ్యేణ వపుషా ।
చిరం జీవన్నేవ క్షపిత పశుపాశ వ్యతికరః
పరానన్దా భిఖ్యం రసయతి రసం త్వద్భజనవాన్ ॥ 99

తా. అమ్మా! నిన్ను సేవించు నీ భక్తుడు సరస్వతీ లక్ష్మీదేవులకు నెలవై బ్రహ్మకు, విష్ణు మూర్తికి శత్రువై విహరించుచున్నాడు. మంచి అందముతో రతీదేవి పాతివ్రత్య భంగము కలిగించుచున్నాడు. అతడు జీవ అవిద్యా పాశ విముక్తుడై శాశ్వతముగ బ్రహ్మానంద సుఖమును ఆస్వాదించుచున్నాడు!

నలువ యాలు పలుకుబోటి, నారాయణుసతి కమల, అ
చలజ హరసతిగ నిన్ను సమ్మతింతురు వేద కోవి
దు లయి పరబ్రహ్మ మహిషి! దుస్తరానవధిక మహిమ
కల తురీయా! మహా మాయగ జగతి భ్రమ ముంతు వీవు! 97

నేను శ్రీ విద్యార్థి నెపుడు నీ కాల్గడిగిన యావ రస
పానీయముం గొందునొ కద! స్వాభావికముగ మూఁగలకు
నైనఁ గైతలనల్లు శక్తి యబ్బుటకున్ హేతువైన
వాణి ముఖాబ్జమందున్న వక్కాకు రసమే కద యది! 98

చేదువు సిరులకు నెలవయి సవతుఁడై వారిమగలకు
నెదిరియై నిన్గొల్చు నాతఁ డీఱువాఱుచేనుండు! చేక్క
నిదగు రూపున రతి యీల్వు నేలపాల్సేయుఁ జేనకయె
బ్రదుకుఁ బరానంద రసప్రపాయియై పశుపాశ ముడిగి! 99

(ఈఱువాఱు=విహరించు. ఈల్వు=మానము)

శ్లో. ప్రదీప జ్వాలాభి ర్దివసకర నీరాజనవిధి
స్సుధాసూతే శ్చన్ద్రోపలజలలవై రర్ఘ్యరచనా ।
స్వకీయై రమ్భోభి స్సలిలనిధి సౌహిత్య కరణం
త్వదీయాభి ర్వాగ్భి స్తవ జనని వాచాం స్తుతి రియమ్॥ 100

తా. అమ్మా! నీవు ఇచ్చిన వాక్కుల చేతనే నిన్ను చేసిన ఈ వాచా స్తుతి సూర్యునికి దివిటీల చేత నీరాజనము ఇచ్చుట వంటిది. చంద్రకాంత శిలలందు ఊరెడు నీటితో చంద్రునకు అర్ఘ్యమిచ్చుట వంటిది. సముద్రపు నీటినే సమర్పించి సముద్రుని తృప్తి పరచుట వంటిది. ఈ విధంగా శంకరులు ఇదంతా అమ్మ పలికించినదే అని వినమ్రంగా చెప్పుచున్నారు.

అరుణునకు దివిటీ తోడ హారతెత్తి నయటు, లమృత
కిరణునికిఁ జేలువరాయి గీలు నీరర్ఘ్య మిచ్చినటు
శరనిధికి స్వకీయ సలిల సౌహిత్యకరణముఁ గూర్చు
సరణి నీ వాక్కులచేత జనని! పల్కిన నీ స్తుతి యిది! 100

(గీలు=స్రవించు, కారు)

సమాపనము

నా జన్మజన్మల కర్మ నాశమై కైవల్యమొంద
నీ జగద్గురు వాణి కిట్లు నే నుడి మార్చు నమ్మ కృప
తోఁ జేయఁ గల్గితిఁ గాని తులతూఁగఁగా నేరదిద్ది
నైజ కవీశ శంకర ఘనరచనతో నెఱ్ఱుదుఁ జుమి!

ఐహికమౌ మోహవాంఛ లన్ని యడంచి కూర్చఁగ వి
దేహముక్తిని నాకును బరితృతతికెల్లం బరా శక్తి
మాహేశ్వరిని మణిద్వీప మధ్యస్థఁ బ్రార్థింతును! మమ
తాహంత్రి! సమమ గ యస్మదాదుల నీలోకిఁ గొనుమ!

శ్రీమజ్జగద్గురు శంకరాచార్య విరచిత సౌందర్యలహరికి
కవితా ప్రసాద్ తెనుఁగు పద్దియపు నుడిమార్పు సంపూర్ణము.
సర్వం శ్రీమాతృచరణ కమలార్పణమస్తు.
లోకాస్సమస్తాస్సుఖినో భవన్తు.

పితరౌ వందే రాజ్యలక్ష్మీ కామేశ్వరౌ



వాస్తుజ్యోతిష విద్వాన్, దైవజ్ఞ రత్న,
కీ.శే. బ్రహ్మశ్రీ కవితా కామేశ్వరశర్మ,
కీ.శే. రాజ్యలక్ష్మి

ఎట్టి వాడైనఁ దండ్రి పరమేశ సమానుఁడె యంద్రు
పుట్టు కిడిన మాత్ర మూలమున! మఱి విద్యను బుద్ధి,
గట్టిగఁ గూర్చి యిహపర కైవల్య సన్మంత్రభిక్షఁ
బెట్టితీవు! పరమేశుండవే యౌదు ప్రత్యక్షముగను!

పాణ్యమౌ విధిఁ బితౄణము ద్విపాత్తుల కేరికి నద్వి
షేణ్య! మాపుకొని యానృణ్యశీలురు కానైతియె! కృత
పుణ్యాత్మ నీకు హృద్భరముఁ బొనరించెదన్ జ్యోతిషాగ్ర
గణ్య! వందనము నొండంతకన్న నేమీఁగలవాడ?



రచయిత పరిచయం

రచయిత: కవితా (వేంకట సూర్య నారాయణ) ప్రసాద్
జననం: 1955
ఊరు: అవనిగడ్డ, కృష్ణాజిల్లా (ఆం.ప్ర)
తల్లిదండ్రులు: వాస్తు జ్యోతిష విద్వాన్, దైవజ్ఞరత్న బ్రహ్మశ్రీ కవితా కామేశ్వర శర్మ, రాజ్యలక్ష్మి.
చదువు: MSc (chemistry), (PhD), PG Dip. (Appd. Statistics)
స్కంధ త్రయ జ్యోతిషము (వారసత్వము).
వృత్తి: D.G.M (retd.), ONGC.
అభినివేశము: పద్య, వచన కవిత్వములు, కథారచన,
వాస్తు జ్యోతిష ముహూర్త శాస్త్రములు.
రచనలు: వివిధ పత్రికలలో పద్య గద్య కవితలు, కథలు, వ్యాసాలు,
ఆకాశవాణి పద్య సమస్యాపూరణలు,
వివిధ కవితా సంకలనములలో రచనలు.

గ్రంథములు: శ్రీ రాజశేఖర శతకము,
శ్రీ వేంకటేశ్వర ద్విశతి,
కొరోన వారణార్థనా పద్యపంచాశిక,
కావవే కామేశ్వరీ!! (శతకము),
ప్రవచన కవితా (౬) కవితలు (వచన కవితా సంపుటి),
మాటవెలదులు (పరశ్శతకము),
ప్రపద్యాపీడము (ఖండ పద్యకవితా సంపుటి),
ఇష్టకథాష్టకము (కథాసంపుటి),
శ్రీ లలితా మధురాక్కరలు
ముహూర్త కామేశ్వరము,
పచన కవితలు,
సౌందర్యలహరి (నుడిమార్పు),
ఎద సొద (వచన కవితా సంపుటి).